VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
www.victoriaoverseas.com
AAERI QEAC No. E334

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 206, పేజీలు - 08
గురువారం, జనవరి 8, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## తెలంగాణ రాజకీయాల్లో
# దిగజారిపోతున్న భాష

### ఒకరిని మించి ఒకరు.. మార్పు ఎప్పటికి.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అభివృద్ధి కంటే అసభ్యత ఎక్కువగా వినిపిస్తోంది. ప్రజాప్రతినిధులు ఉండాల్సిన హుందాతనాన్ని పక్కన పెట్టి, వీధి స్థాయి మాటలతో పరస్పర విమర్శలకు దిగడం రాష్ట్ర ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య సాగుతున్న ఈ భాషా యుద్ధం అంతకంతకూ పెరుగుతోంది.

**తెలంగాణ రాజకీయంలో బూతుల పర్వం**

తెలంగాణ గడ్డపై రాజకీయాలు ఎప్పుడూ వేడిగా ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో నాయకులు వాడుతున్న భాష మాత్రం సరిహద్దులు దాటుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల మధ్య సాగుతున్న వ్యక్తిగత దూషణలు ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వర్సెస్ కేటీఆర్ అనే స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల వరంగల్ వేదికగా జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని, రేవంత్ రెడ్డిని ప్రజలు ఎన్నిసార్లు ఉరి తీసినా పాపం లేదని వ్యాఖ్యానించడం తీవ్ర దుమారం రేపింది. అశోక్ నగర్ వేదికగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, రైతు రుణమాఫీ

2లో..

## ఏపీ ఆర్థిక రాజధాని
# విశాఖ

**- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదన్న నారా లోకేశ్**



విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) విశాఖపట్నాన్ని ఏపీకి ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని నారా లోకేష్ ప్రకటించారు. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్లతో పాటు భారీ పరిశ్రమలు తరలివస్తున్నాయని తెలిపారు. ఓ పత్రికపై తాను దాఖలుచేసిన పరువు నష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం కోర్టుకు హాజరయ్యారు.

2లో..

## కుక్క కరిచే మూడ్‌లో ఉందో లేదో
# ఎవరూ చెప్పలేరు

**- సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా సామాన్య పౌరులను వణికిస్తున్న వీధి కుక్కల దాడుల సమస్యపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మంగళవారం జరిగిన విచారణలో భాగంగా “ఒక కుక్క కరిచే మూడ్‌లో ఉందో లేదో అని దాని మనసును ఎవరూ చదవలేరు” అని ధర్మాసనం అభిప్రాయపడింది. కుక్క కాటు వంటి సంఘటనల్లో చికిత్స కంటే నివారణే ఉత్తమం అని కోర్టు స్పష్టం చేసింది. గత కొంతకాలంగా విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్ల వంటి బహిరంగ ప్రదేశాల్లో కుక్కల దాడులు విపరీతంగా పెరగడం పట్ల న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

**నివాస ప్రాంతాల నుంచి తరలింపునకు ఆదేశం**

గత నవంబర్‌లో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా,

2లో..

# నీళ్లపై రాజకీయాలు సరి కాదు

**- పోటాపోటీగా మాట్లాడొద్దు చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

- సముద్రంలోకి పోతున్న నీటిని ఎవరైనా వాడుకోవచ్చన్న చంద్రబాబు
- కొందరు మాట్లాడుతున్న మాటలు తనకు అర్థం కావడం లేదని వ్యాఖ్య
- రెండు రాష్ట్రాల మధ్య విరోధాలు పెంచొద్దని హితవు



అమరావతి (ప్రశ్న న్యూస్) నీళ్లపై రాజకీయాలు చేయడం మంచిది కాదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ వద్ద జల వివాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్లపై పోటాపోటీగా మాట్లాడటం సరి కాదన్నారు. తెలంగాణ గోదావరి నీటిని మంజీరాకు మళ్లించినప్పుడు కూడా తాము అభ్యంతరం చెప్పలేదన్నారు. గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయన్నారు. నీటి విషయంలో తెలంగాణ ప్రభుత్వం రాజకీయం చేయవద్దని, సముద్రంలో కలిసే నీటిని ఎవరైనా వాడుకోవచ్చని స్పష్టం చేశారు. తెలుగు జాతి ఒక్కటేనని, ఇరు రాష్ట్రాల మధ్య ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి తప్ప భావోద్వేగాలతో ఆడుకోవడం సరికాదని ఆయన హితవు పలికారు. గతంలో ఉమ్మడి

2లో..

# మున్సిపల్ ఎన్నికలపై కీలక అప్‌డేట్

**- ఈనెలలోనే నోటిఫికేషన్, ఈసీ చర్యలు**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది. గతేడాది డిసెంబర్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ), ఇప్పుడు పట్టణ పోరుపై దృష్టి సారించింది. జనవరి 20వ తేదీ నాటికి రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండటంతో దానికి సంబంధించి ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ్లయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు చివరి తేదీ జనవరి 12 అని తెలిపారు. అదే రోజున ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని మొదట ఆదేశించారు. టీ పోల్ యాప్‌లో, ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను జనవరి 13వ తేదీన అప్‌లోడ్ చేయాలి. జనవరి 16వ తేదీన ఫోటోలతో కూడిన ఓటర్ల తుది జాబితా ప్రచురించనున్నారు. వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల వివరాలను కూడా ఆరోజే వెల్లడిస్తారు. ఇక జనవరి 20వ తేదీన మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

2లో..

# 'గ్రోక్' అసభ్యకర, అశ్లీల కంటెంట్‌పై 'ఎక్స్' నివేదిక

**- సంతఅప్తి చెందని కేంద్రం**

Grok

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గ్రోక్ 'ఏఐ' వేదికలో అసభ్యకర, అశ్లీల కంటెంట్‌ను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటీసులపై 'ఎక్స్' నివేదికను సమర్పించింది. 'గ్రోక్'కు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన గడువు నేటి సాయంత్రంతో ముగిసింది. దీంతో గడువులోగా నివేదికను సమర్పించింది. 'ఎక్స్' ప్లాట్‌ఫాంలోని 'గ్రోక్' ద్వారా

2లో..

# హైదరాబాద్ "హిల్ట్" పాలసీ కథేంటి.?

**- రేవంత్ సర్కార్ లక్ష్యమేంటి.?**
**- ప్రతిపక్షాల నుంచి వ్యతిరేకత ఎందుకు.?**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో 'హిల్ట్' పాలసీ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చే క్రమంలో తీసుకువచ్చిన ఈ విధానంపై అటు ప్రభుత్వం, ఇటు ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో అసలు హిల్ట్ పాలసీ అంటే ఏంటి.? ఈ పాలసీని తీసుకురావడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏంటి.? ప్రతిపక్షాలు ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.? మొదలైన విషయాలను తెలుసుకుందాం.

**-అసలేంటి 'హిల్ట పాలసీ.?**

హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీకి సంక్షిప్త రూపమే హిల్ట్ పాలసీ. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న పరిశ్రమలను నగరం బయటకు తరలించి, సుమారు 9,292 ఎకరాల

2లో..

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

**- 20 మందికి ట్రాన్స్‌ఫర్లు, పోస్టింగ్‌లు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ పోలీస్ శాఖలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా భారీగా ఐపీఎస్‌లకు స్థాన చలనం కల్పిస్తూ పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న నాలుగు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న డీసీపీలను భారీ మొత్తంలో బదిలీ చేస్తూ తెలంగాణ హోంశాఖ ఉత్తర్వులు వెలువరించింది. కొత్తగా ఏర్పాటైన జోన్లతోపాటు ఇతర విభాగాలకు కూడా ఐపీఎస్‌లను ట్రాన్స్‌ఫర్ చేస్తూ హోంశాఖ ఉత్తర్వులు వెలువరించింది. మొత్తం నాలుగు కమిషనరేట్ల పరిధిలో కొత్తగా ఏర్పాటైన జోన్లకు 20 మంది ఐపీఎస్‌లను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి_.రామకృష్ణ రావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

2లో..

# అమరావతికి చట్టబద్ధత కల్పించండి

**- అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించిన ఆయన, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని ప్రధానంగా విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు పర్యటనను ముగించుకుని నేరుగా ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు, అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, అమరావతిని ఏపీ రాజధానిగా ఖరారు చేస్తూ పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టి చట్టబలం

2లో..

# ఖమ్మం జిల్లాలో ఎగిరేది గులాబీ జెండానే

- జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపణ
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు సర్పంచ్ ఎన్నికలు జరిగాయని వెల్లడి
- బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్‌లను గెలుచుకుందని వెల్లడి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేసిందేవిరీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేవిరీ లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో ఈ కార్యక్రమం జరిగింది.నాడు ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కేసీఆర్ సీతారామసాగర్ ప్రాజెక్టును నిర్మించతలపెట్టి 90 శాతం పనులను పూర్తిచేశారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో 7.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, గోదావరి జలాలపై పూర్తి హక్కులు ఖమ్మం జిల్లాకే దక్కాలని నాడు కేసీఆర్ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు.

2లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

**- సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డికి నోటీసులు**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) అధికారులు ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డికి నోటీసులు జారీ చేయడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపుతోంది. కేవలం అధికార పక్షమే కాకుండా విపక్ష నేతలకు

2లో..

## తెలంగాణ రాజకీయాల్లో

# దిగజారిపోతున్న భాష

విషయంలో కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీనికి కౌంటర్‌గా వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అత్యంత తీవ్రంగా స్పందించారు. కేటీఆర్ తన భాష మార్చుకోవాలి. మళ్లీ వరంగల్‌కు వస్తే చెప్పులతో కొట్టిస్తాం అంటూ ఆయన బహిరంగంగా హెచ్చరించడం తెలంగాణ రాజకీయాల్లో స్థాయి ఎంతగా దిగజారిందో తెలియజేస్తోంది.

### సభలోనూ అసభ్య పదజాలం

కేవలం బయట సభల్లోనే కాకుండా, పవిత్రమైన అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమయ్యాయి. ప్రతిపక్ష నేత కేసీఆర్ గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, మా చిత్తశుద్ధిని ప్రశ్నిస్తే చూస్తూ ఊరుకోం మీ నాలుకలు కోస్తాం" అని సీఎం అనడం సంచలనం సృష్టించింది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హెూదాలో ఉండి, శాసనసభ రికార్డుల్లో ఉండేలా ఇటువంటి పరుష పదజాలాన్ని వాడటం ఏమాత్రం సమంజసం కాదని మేధావులు అభిప్రాయపడుతున్నారు. రేవంత్ రెడ్డి అత్యంత అసభ్యకరమైన పద ప్రయోగం చేశారని బీఆర్ఎస్ తో పాటు బీజేపీ కూడా విమర్శలు గుప్పించింది.

### రాజకీయాల్లో పిహెచ్‌డీల స్థాయి తిట్లు

నాయిని రాజేందర్ రెడ్డి వంటి నేతలు మాట్లాడుతూ మాకు తిట్టడంలో పీహెచ్‌డీలు ఉన్నాయి, మేము మొదలు పెడితే మీరు తల దాచుకోవడానికి చోటు ఉండదు అని అనడం గమనిస్తే, రాజకీయాల్లో మేధోపరమైన చర్చ కంటే వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యత పెరిగిందని అర్థమవుతోంది. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ చదువుకున్న వారు, ప్రపంచ జ్ఞానం ఉన్న వారు అయినప్పటికీ రాజకీయ ప్రత్యర్థులపై దాడి చేసే క్రమంలో వాడుతున్న పదజాలం యువతకు తప్పుడు సందేశాన్ని ఇస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో భాష ఒక ఆయుధంగా ఉండేది. కానీ ఇప్పుడు అది కేవలం ప్రత్యర్థులను కించపరిచే సాధనంగా మారింది. ప్రజల సమస్యల కంటే, ఎవరు ఎవరిని ఎంత ఎక్కువగా తిట్టారనే దానిపైనే సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఈ సంస్కృతి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో సామాన్య ప్రజలు ప్రజాప్రతినిధులపై గౌరవం కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా నాయకులు ఆత్మపరిశీలన చేసుకుని, భాషా హుందాతనాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఏపీ ఆర్థిక రాజధాని విశాఖ

అక్కడ మీడియాతో మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగదు జరగనివ్వం. అది మా ప్రభుత్వ నిబద్ధత అని స్పష్టం చేశారు. పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు కేటాయించడంపై స్పందిస్తూ మన యువతకు ఉద్యోగాలు రావాలన్నా, పెట్టుబడులు పెరగాలన్నా కంపెనీలకు రాయితీలు ఇవ్వడంలో తప్పులేదని ఆయన స్పష్టం చేశారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు వస్తే ఆ ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుంది. అటువంటప్పుడు ఉపాధి కల్పించే కంపెనీలకు రాయితీలు ఇస్తే తప్పు లేదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం మొత్తానికి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనల్లో ఒక్క ఆంధ్రప్రదేశ్ వాటానే 25.3 శాతంగా ఉందని అంటే దేశవ్యాప్తంగా వస్తున్న ప్రతి నాలుగు రూపాయల పెట్టుబడిలో ఒక రూపాయి ఏపీకే వస్తోందని లోకేష్ తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం వల్ల ఇది సాధ్యమైందన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఇతర రాష్ట్రాలతో కాకుండా ప్రపంచ దేశాలతోనే పోటీ పడుతోందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే విశాఖలో ఐటీ, ఫార్మా, డేటా సెంటర్ల హబ్ సిద్ధమవుతోందని, రాబోయే పదేళ్లలో హైదరాబాద్ అభివృద్ధిని విశాఖ అధిగమిస్తుందని జోస్యం చెప్పారు. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు ఉత్తరాంధ్రను వేగంగా అభివృద్ధి చేయడమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని లోకేష్ స్పష్టం చేశారు. భోగాపురం విషయంలో ఎర్రబస్సు ఆగని ఊరికి ఎయిర్‌పోర్టు అవసరమా? అని నాడు జగన్ ప్రశ్నించిన విషయాన్ని లోకేష్ గుర్తు చేశారు. అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం దానిని ఏమీ చేయలేకపోయిందని, ఇప్పుడు అమరావతికి అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం కావాలనే భూసేకరణ చేస్తున్నామని వివరించారు. పట్టిసీమ ప్రాజెక్టును దండుగ అన్న జగన్, గత ఐదేళ్లు అదే ప్రాజెక్టు నీటిని వాడుకున్నారని ఎద్దేవా చేశారు. సముద్రంలో కలిసే వేల టీఎంసీల గోదావరి జలాలను కాపాడి రాయలసీమకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. మేము తెలంగాణ ప్రాజెక్టులకు ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీటిని తెలంగాణ వాడుకోవచ్చు లేదా చెన్నైకి కూడా ఇవ్వవచ్చు మాకు అభ్యంతరం లేదు అని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా కించపరిచేలా, తన గౌరవానికి భంగం కలిగించేలా కావాలనే అబద్ధపు వార్తలు రాశారని అందుకే న్యాయపోరాటం చేస్తున్నానన్నారు. ప్రభుత్వ సొమ్మును నా సొంత ఖర్చులకు వాడినట్లు ఓ పత్రిక రాసింది అది పచ్చి అబద్ధం అని ఆధారాలతో సహా నిరూపించా. నేను ఎప్పుడూ తప్పు చేయలేదు, చేసే ప్రసక్తే లేదు. చట్టాన్ని ఉల్లంఘించే వారు ఎవరైనా సరే వదిలిపెట్టేది లేదు అని ఆయన హెచ్చరించారు. రాజకీయ విమర్శల పేరుతో మహిళలను, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని వేధించే సైకోల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు.

## కుక్క కరిచే మూడ్‌లో

# ఉందో లేదో ఎవరూ చెప్పలేరు

జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాల వంటి చోట్ల కుక్కల దాడులు పునరావృతం కావడం అనేది పాలనాపరమైన ఉదాసీనతే అని తెలిపింది. అలాగే వ్యవస్థాగత వైఫల్యమని కూడా కోర్టు మండిపడింది. ఈ నేపథ్యంలోనే వీధి కుక్కలను వెంటనే పట్టుకుని నిర్ణీత షెల్టర్ హెూమ్‌లకు తరలించాలని అధికారులను ఆదేశించింది. అలాగే అక్కడే వాటికి సక్రమంగా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు, వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. అత్యంత ముఖ్యంగా ఒకసారి పట్టుకున్న కుక్కలను తిరిగి అదే ప్రాంతంలో వదిలి పెట్టకూడదని కోర్టు నిబంధన విధించింది.గతేడాది జూలైలో ఢిల్లీ. దాని చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించి సుప్రీం కోర్టు షాకింగ్ తీర్పును ఇచ్చింది. వీధి కుక్కల వల్ల రేబిస్ మరణాలు పెరుగుతున్నాయని అందువల్ల నివాస ప్రాంతాల నుంచి కుక్కలను షెల్టర్లకు తరలించడం తప్పనిసరని పేర్కొంది. కుక్కలను పట్టుకునే ప్రక్రియను అడ్డుకునే వ్యక్తులు లేదా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అలాగే హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల నుంచి పశువులు, ఇతర వీధి జంతువులను తొలగించాలని కూడా సూచించింది.కుక్కలకు ఆహారం పెట్టే విషయంలోనూ కోర్టు స్పష్టత ఇచ్చింది. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ ఆహారం వేయడం వల్ల కుక్కల గుంపులు పెరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించింది. అందుకే మున్సిపల్ అధికారులు కుక్కలకు ఆహారం అందించడానికి ప్రత్యేకంగా 'ఫీడింగ్ స్పేస్లలను ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘించి బహిరంగంగా ఆహారం పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ముఖ్యంగా పిచ్చి కుక్కలు లేదా విపరీతమైన దూకుడు ప్రదర్శించే కుక్కల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు సూచించింది. పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే ఈ సమస్యను మానవీయ కోణంలో ఎలా పరిష్కరించాలో సుప్రీంకోర్టు తన ఆదేశాల ద్వారా స్పష్టం చేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

కూడా నోటీసులు అందడంతో ఈ దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. అదే సమయంలో బీఆర్ఎస్ నేతలు చిరుమర్తి లింగయ్య, జైపాల్ యాదవ్‌లకు కూడా సిటి నోటీసులు ఇచ్చింది. ఈ వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా భావిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న సిట్ తాజాగా ముగ్గురు కీలక వ్యక్తులకు నోటీసులు జారీ చేసింది. కొండల్ రెడ్డి, జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలను జనవరి 8వ తేదీన ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆయనతో పాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి ఫోన్‌ను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన బాధితుడిగా కొండల్ రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు సిట్ అధికారులు ఈ నోటీసులు ఇచ్చినట్లు సమాచారం.

బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్ (కల్వకుర్తి), చిరుమర్తి లింగయ్య (నకిరేకల్)లకు కూడా సిట్ అధికారులు నోటీసులు అందించారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న రాజకీయ కోణాలు,
ఆ ఆదేశాలు ఎక్కడి నుంచి వచ్చాయనే అంశంపై వీరిద్దరినీ ప్రశ్నించే అవకాశం ఉంది. ఇదే కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావులకు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారం ఎవరికి చేరింది, దీని వెనుక ఉన్న మాస్టర్ మైండ్ ఎవరు అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు.

# హైదరాబాద్ "హిల్ట్" పాలసీ కథేంటి.?

పారిశ్రామిక భూముల వినియోగాన్ని మార్చుకునే అవకాశం కల్పించడం ఈ పాలసీ ఉద్దేశం. గత 50 ఏళ్లలో హైదరాబాద్ నగరం ఊహించని వేగంగా విస్తరించింది. ఒకప్పుడు నగరం వెలుపల ఉన్న బాలానగర్, సనత్‌నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి పారిశ్రామిక వాడలు ఇప్పుడు జనావాసాల మధ్యకు వచ్చేశాయి. ఫ్యాక్టరీల పక్కనే అపార్ట్‌మెంట్లు, నివాసాలు ఉండటం వల్ల ప్రజలు తీవ్ర కాలుష్యం బారిన పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడం కోసం పరిశ్రమలను రింగ్ రోడ్ అవతలకు తరలించి, అప్పటి వరకూ పరిశ్రమలు నడిపిన భూములను పారిశ్రామిక జోన్ల నుంచి మల్టీ-యూజ్ అంటే రెసిడెన్షియల్, కమర్షియల్ జోన్లుగా మార్చుకునే వెసులుబాటు కల్పించనున్నారు. ఈ పాలసీ కింద ఆయా ఇండస్ట్రియల్ భూములను నివాస ప్రాంతాలుగా మార్చనున్నారు. బదులుగా పరిశ్రమల యజమానులకు ఓఆర్ఆర్ వెలుపల భూములు కేటాయిస్తారు. అయితే ఇలా కన్వర్ట్ చేసే భూములు ప్రభుత్వ భూములు కావని, ఆ భూములు పరిశ్రమల యజమానులవేనని ప్రభుత్వం చెబుతోంది.

### - ప్రభుత్వానికి ఆదాయం, పర్యావరణానికి మేలు

అసెంబ్లీ వేదికగా పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఈ పాలసీ ప్రయోజనాలను వివరించారు. నగరం మధ్యలో పరిశ్రమలు ఉండటం ద్వారా గాలి నాణ్యత (ఏక్యూఐ) క్షీణించడం, భూగర్భ జలాల్లో భారలోహాలు పెరగడం వంటివి చోటు చేసుకొని రాబోయే తరాలకు జన్యు సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఫ్యాక్టరీలను నగరం వెలుపలకు తరలించకపోతే భావితరాలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చినట్టేనని మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు నగరంలోని కాలుష్య తీవ్రతకు అద్దం పడుతున్నాయి. ఇండ్ల మధ్య పరిశ్రమలుంటే ఏం జరుగుతుందనే దానికి భోపాల్ గ్యాస్ దుర్ఘటన, విశాఖపట్నం ఎల్జీ పాలిమర్స్ ప్రమాదం లాంటివి ఉదాహరణలుగా చెబుతున్నారు.ఈ పాలసీ ద్వారా నగరంలో మధ్యలో ఉన్నటువంటి రెడ్, ఆరెంజ్ కేటగిరీ పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించడం ద్వారా నగరాన్ని కాలుష్య కాటు నుంచి కాపాడాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ భూముల మార్పిడి కోసం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ రేటులో 30 శాతం నుంచి 50 శాతం వరకు ఫీజు వసూలు చేస్తారు. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.10,776 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. ఈ నిధుల్లో 25 శాతాన్ని ఓఆర్ఆర్ వెలుపల కొత్త పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి కేటాయిస్తారు. ఇది బలవంతపు చర్య కాదని, పారిశ్రామికవేత్తలు స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు. అప్లికేషన్ నుంచి రెగ్యులరైజేషన్ వరకు అన్నింటికీ కాలపరిమితి విధించి వ్యవస్థను వేగవంతం చేసినట్లు తెలిపారు.

### - 'భారీ కుంభకోణం' ఆరోపణలు

అయితే బీఆర్ఎస్, బీజేపీలు ఈ పాలసీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హిల్ట్ పాలసీ పేరుతో పారిశ్రామిక భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ధారాదత్తం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. వేల కోట్ల రూపాయల భూములను తక్కువ ధరకే కన్వర్ట్ చేసి, అధికార పార్టీ నేతలు లాభపడాలని చూస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ ధరలకు ప్రభుత్వం వసూలు చేస్తున్న కన్వర్షన్ ఫీజుకు పొంతన లేదని బీజేపీ అంటోంది. ప్రభుత్వ భూములను అగ్గువకు అమ్మేయటానికి చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. 9 వేల ఎకరాలను రియల్ ఎస్టేట్ జోన్లుగా మార్చడం ద్వారా బిల్డర్లకు మాత్రమే ప్రయోజనం చేకూరుతుందని ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి.ఈ ఆరోపణలను రేవంత్ సర్కార్ తిప్పికొడుతోంది. ఈ పాలసీ పునాదులు ఉమ్మడి రాష్ట్రంలోనే పడ్డాయని, కాలుష్యాన్ని కలిగించే పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని 2013లో కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. నగరంలోని పరిశ్రమలు రింగ్ రోడ్డు వెలుపలకు తరలించి ఆరు ఇండస్ట్రియల్ పార్కులుగా మార్చడం కోసం 2020లోనే బీఆర్ఎస్ హయాంలోనే గ్రిడ్ పాలసీని ప్రకటించిన విషయాన్ని మంత్రులు గుర్తు చేస్తున్నారు. తాము చేస్తున్నది కేవలం యాజమాన్య హక్కులు ఉన్న ప్రైవేట్ భూముల కన్వర్షన్ మాత్రమేనని, ప్రభుత్వ భూములను అమ్మడం లేదని స్పష్టం చేశారు. కాలుష్య కారక పరిశ్రమలు లీజు భూముల్లో ఉన్నా, సొంత భూముల్లో ఉన్నా కచ్చితంగా తరలించి తీరుతామని తేల్చి చెబుతున్నారు. హిల్ట్ పాలసీ రాష్ట్రానికి మేలు చేస్తుందని మంత్రులు స్పష్టం చేస్తున్నారు.హిల్ట్ పాలసీని ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, ఆదాయ మార్గంగా చూస్తుంటే ప్రతిపక్షాలు భూ కుంభకోణంగా పేర్కొంటున్నాయి. నగరాభివృద్ధికి పరిశ్రమల తరలింపు అవసరమే అయినప్పటికీ ఈ ప్రక్రియలో పారదర్శకత పాటించడం, భూముల విలువను శాస్త్రీయంగా నిర్ణయించడం ద్వారానే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసే అవకాశం ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హిల్ట్ పాలసీని పారదర్శకంగా మార్చడం కోసం రూ.4 లక్షల కోట్లకుపైగా విలువైన భూముల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని నిరూపించడం కోసం ఈ పాలసీ విషయమై మరింతగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ లాంటి నేతలు సూచిస్తున్నారు.

# ఖమ్మం జిల్లాలో ఎగిరేది గులాబీ జెండానే

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు.ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కవిరీషన్‌లకు కక్కుర్తిపడి ప్రాజెక్టును పక్కనపెట్టారని మండిపడ్డారు. ఆ ముగ్గురు మంత్రులు ప్రజలకు మేలు చేయగల మొనగాళ్లు కాదని, మోసగాళ్లని కేటీఆర్ విమర్శించారు. వారు 30 శాతం చొప్పున కవిరీషన్‌లు వసూలు చేసి జేబులు నింపుకోవడమే తప్ప జిల్లాకు పనికొచ్చే పనులు ఒక్కటి కూడా చేయడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో ఈస్ట్‌మన్ కలర్‌లో సినిమా చూపెట్టారని, ఇదిస్తాం అదిస్తాం అని నోటికొచ్చిన హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఏదీ ఇవ్వలేదని విమర్శించారు. అశ్వారావుపేటలో ఒక్క సీతారామసాగర్ ప్రాజెక్టు ద్వారా 1.30 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేలా కేసీఆర్ డిజైన్ చేశారని కేటీఆర్ చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు, ఇల్లందు నియోజకవర్గంలో 20 వేల ఎకరాలకు, కొత్తగూడెంలో 10 వేల ఎకరాలకు, వైరాలో 20 వేల ఎకరాలకు నీళ్లిచ్చేలా కేసీఆర్‌గారు సీతారామ ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ ఆ ప్రాజెక్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఈ రెండేళ్లలో ప్రభుత్వం చేసింది ఏమైనా ఉందంటే అది ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలేని, కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# అమరావతికి చట్టబద్ధత కల్పించండి

కల్పించాలని కోరారు. ఇలా చేయడం వల్ల రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని ఆయన వివరించారు. అలాగే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన 'జీ-రామ్-జీ' పథకంలోని నిబంధనలపైనా చంద్రబాబు చర్చించారు. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడం వల్ల, ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, ఈ విషయంలో ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న సహకారానికి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై కూడా ఇరువురు నేతలు సమీక్షించుకున్నారు.

# 'గ్రోక్' అసభ్యకర, అశ్లీల కంటెంట్‌పై 'ఎక్స్' నివేదిక

మహిళల అభ్యంతరకరమైన చిత్రాలను అనుమతి లేకుండా రూపొందించిన, అశ్లీల కంటెంట్ కార్యకలాపాల్లో పాల్గొన్న ఖాతాలను శాశ్వతంగా నిలిపివేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐటీ మంత్రిత్వ శాఖకు ఎలాన్ మస్క్ యాజమాన్యంలోని సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' తెలిపింది. అయితే, ఈ సమస్యకు గల కారణాలపై ఎలాంటి సాంకేతిక వివరణ లేకపోవడం, గ్రోక్ అలాంటి చిత్రాలను రూపొందించకుండా నిరోధించే చర్యలు ఈ నివేదికలో లేకపోవడంతో కేంద్రం సంతృప్తిగా లేదని తెలుస్తోంది. తదుపరి చర్యలపై కేంద్రం సమాలోచన చేస్తోందని సమాచారం.'ఎక్స్'లో అసభ్యకర కంటెంట్‌కు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిపై ఆయా సామాజిక మాధ్యమ వేదికలదే బాధ్యత అని కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పష్టం చేసింది. స్థానిక ఐటీ చట్టాలను ఉల్లంఘిస్తూ రూపొందించిన, వ్యాప్తి చేసిన కంటెంట్ మొత్తాన్ని తక్షణమే తొలగించాలని పేర్కొంటూ జనవరి 2న 'ఎక్స్'కు ఆదేశాలు జారీ చేసింది. అభ్యంతరకర కంటెంట్, యూజర్లు, అకౌంట్ల పైనా చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలకు సంబంధించి 72 గంటల్లో నివేదిక అందజేయాలని ఆదేశించింది. కేంద్రం చర్యల నేపథ్యంలో 'ఎక్స్' ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది. చట్టవిరుద్ధ కంటెంట్ రూపొందించేందుకు గ్రోక్‌ను ఉపయోగించే వారు తదుపరి పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. అదే సమయంలో నివేదికకు మరింత గడువు కోరగా, కేంద్రం సానుకూలంగా స్పందించి నేటి వరకు సమయం ఇచ్చింది.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

### -బదిలీ అయిన ఐపీఎస్‌లు

సౌత్ రేంజ్ అదనపు సీపీ - తఫ్సీర్ ఇక్బాల్, నార్త్ రేంజ్ జాయింట్ సీపీ - శ్వేత, స్పెషల్ బ్రాంచ్ జాయింట్ సీపీ - విజయ్ కుమార్, కూకట్‌పల్లి డీసీపీగా - రితిరాజ్, చేవెళ్ల - యోగేశ్ గౌతమ్, మహేశ్వరం జోన్ (ఫ్యూచర్ సిటీ కమిషనరేట్) - . నారాయణ రెడ్డి, ఎల్బీనగర్ - అనురాధ, ఉప్పల్ జోన్ - సురేశ్ కుమార్, సికింద్రాబాద్ - . రక్షిత, కుత్బుల్లాపూర్ - ఎన్. కోటిరెడ్డి, చార్మినార్ జోన్ - కిరణ్ ప్రభాకర్, శేరిలింగంపల్లి - సీహెచ్ శ్రీనివాస్, మల్కాజిగిరి జోన్ - శ్రీధర్, ఖైరతాబాద్ జోన్ - శిల్పవల్లి, రాజేంద్ర నగర్ - శ్రీనివాస్, గోల్కొండ జోన్ - చంద్ర మోహన్, జూబ్లీ హిల్స్ జోన్ - రమణా రెడ్డి, శంషాబాద్ జోన్ - రాజేశ్, షాద్‌నగర్ (ఫ్యూచర్ సిటీ కమిషనరేట్) - శిరీష, సిద్దిపేట సీపీ - సాధనా రష్మీ పెరుమాళ్.

# నీళ్లపై రాజకీయాలు సరి కాదు

రాష్ట్రంలో తానే మహబూబ్‌నగర్‌కు జూరాల నుంచి నీళ్లిచ్చానని, దేవాదుల, కల్వకుర్తి వంటి ప్రాజెక్టులను ప్రారంభించానని గుర్తు చేస్తూ, ప్రజల ప్రయోజనాల కోసం రాజకీయాలు చేయాలే తప్ప విరోధాలు పెంచకూడదని ఆయన సూచించారు. నీటి విషయంలో గొడవలు పడటం వల్ల రెండు రాష్ట్రాలూ నష్టపోతాయని, సామరస్య పూర్వక చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం , నీటి లభ్యతపై తెలంగాణ ప్రభుత్వంతో కలిసి చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. గోదావరి మిగులు జలాలను కృష్ణా డెల్టాకు తరలించడం ద్వారా రాయలసీమతో పాటు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకు కూడా మేలు జరుగుతుందని బాబు పేర్కొన్నారు. తెలుగు ప్రజల ప్రయోజనాలే మాకు ముఖ్యం. విభజన సమస్యలు ఉన్నప్పటికీ, సాగునీటి విషయంలో మొండివైఖరి ప్రదర్శించకుండా, ఉమ్మడి ప్రయోజనాల కోసం అడుగులు వేయాలి అని ఆయన అభిప్రాయపడ్డారు. పోలవరం ప్రాజెక్టు కేవలం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే కాదని, ఇది దేశానికే గర్వకారణమైన బహుళార్థసాధక ప్రాజెక్టు అని ఆయన నొక్కి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పనుల ఆలస్యం వల్ల ఖర్చు పెరగడమే కాకుండా, రాష్ట్ర రైతులకు అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రాజెక్టు ఎత్తు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తి లేదని, పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ చేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వరదల సమయంలో లోతట్టు ప్రాంతాలకు, సరిహద్దు రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా శాస్త్రీయంగా మేనేజ్‌మెంట్ చేస్తామని భరోసా ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఏపీలో కరువు అనేది ఉండదని, గోదావరి జలాలను ఒడిసి పట్టడం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చంద్రబాబు తన ప్రసంగంలో ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన వెల్లడించారు.

# మున్సిపల్ ఎన్నికలపై కీలక అప్‌డేట్

### -ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు

2019 నాటి ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకుని బీఎల్‌వోల ద్వారా క్షేత్రస్థాయిలో వివరాల పరిశీలన జరుగుతోంది. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని సిద్ధం చేయాలని కలెక్టర్లను ఈసీ ఆదేశించింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయడానికి ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ అయ్యాయి. గురువారం రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించి, వారి సూచనలను తీసుకోనుంది. తుది ఓటర్ల జాబితాను ఆయా వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దీనివల్ల ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, బూత్ వివరాలు తెలుస్తాయని ఈసీ వెల్లడించింది. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సౌకర్యాలపైనా కలెక్టర్లకు ఈసీ దిశానిర్దేశం చేసింది. బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్‌ను నియమించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని ఎన్నికల కమిషన్ సూచించింది.

## వేములవాడలోసంచార జాతుల

# సమ్మేళనం

**వేములవాడ:** సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో వేములవాడ పద్మావతి కల్యాణ మండపంలో వేములవాడలోని 12 సంచార జాతి కులాల కుటుంబాల సమ్మేళనం జరిగింది. దీనికి అఖిల భారత సమరసతా కళా విభాగం రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యంత నిరుపేదలు,రాజ్యాంగ ఫలాలు అందకుండా నిర్లక్ష్యం చేయబడిన ఈ సంచార జాతి కులాల పట్ల తరతరాలుగా వివక్షతకొనసాగుతున్నదని,అందువల్ల తెలంగాణాలో సంచార జాతి ప్రజల మధ్య సమరసాతా వేదిక సర్వే నిర్వహించి వారి సమస్యలు ప్రభుత్వానికి నివేదిస్తుందని చెప్పారు. సంచారా జాతి పిల్లలకు హైదరాబాద్ లో ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. చదువుకున్నప్పుడే సంచార జాతర కుటుంబాల్లో సరియైన జీవన వికాసం పెంపొందించుకుంటారని, సంచార జాతులకు నిజమైన రిజర్వేషన్లు ప్రతీక ఆర్థిక బడ్జెట్ రాష్ట్రం కేటాయించాలని పేర్కొన్నారు.అనంతరం రాష్ట్ర వైద్యుల సంఘం కార్యదర్శి డా సురేంద్ర బాబు మాట్లాడుతూ పిల్లల్ని చదివించాలని, బిక్షాటన మానెయ్యాలని,స్వాభిమానంగా బ్రతకాలని చెప్పారు. అనంతరం సంచార కుటుంబాలకి చలికాలం నుండి రక్షించుకోవడానికి 200 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ బాబు, కొల్లూరి రామారావు, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, రాష్ట్ర నాయకులు గోపు బాలరాజు, సంతోష్ కుమార్, సామాజిక సమరసత కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోర్టుకు హజరయిన మంత్రి లోకేష్

**విశాఖపట్నం** విశాఖ 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హజరయ్యారు. తనపై సాక్షి పత్రిక ప్రచురించిన అసత్య కథనంపై మంత్రి నారా లోకేష్ పరువునష్టం దావా వేసారు. బుధవారం నాడు విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. ఇప్పటికే ఈ కేసులో రెండు దఫాలు క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి అయ్యాయి. బుధవారం మూడోసారి క్రాస్ ఎగ్జామినేషన్ కు లాయర్లతో కలిసి మంత్రి లోకేష్ హజరయ్యారు. చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి' శీర్షికతో 2019, అక్టోబర్ 22న సాక్షి పత్రిక అసత్య కథనం రాసిందని లోకేష్ పిర్యాదు చేసారు.

# శ్రీవారి సేవలో మారిషన్ దేశ అధ్యక్షుడు

**తిరుమల** మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోఖూ ల్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల స్వామి వారిని చేరుకు న్నారు. పద్మావతి అతిథి భవనం వద్ద టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, రిసెప్షన్ డిప్యూటీ ఈవో భాస్కర్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. తరువాత అయన వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోని పూజలు చేశారు.

## విశాఖ పార్టీ కార్యాలయంలో

# మంత్రి నారా లోకేష్ 80వ రోజు ప్రజాదర్బార్

**విశాఖపట్నం:** విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 80వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్ ను కలిసేందుకు విశాఖ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. విశాఖ 83వ డివిజన్ పరిధిలోని ఏఎంసీ కాలనీలో 192 కుటుంబాలకు రెండు దశాబ్దాల క్రితం ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన అపార్ట్ మెంట్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, ఇళ్లు పునర్ నిర్మించి తమను ఆదుకోవాలని కాలనీ వాసులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తలసేమియా వ్యాధిగ్రస్థుల పిల్లల కోసం విశాఖలో కేర్ సెంటర్ నిర్మాణానికి స్థలం కేటాయింపుతో పాటు తగిన నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని విశాఖ కారుణ్య స్వచ్ఛాంధ్ర సేవా సంస్థ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం ముషిడిపల్లిలో యాదవ సామాజికవర్గానికి ఇళ్ల స్థలాలు కేటాయింపుతో పాటు కమ్యూనిటీ భవనం నిర్మించాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఆధారం లేని తనకు కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని విశాఖ మద్దిలపాలెం కేఆర్ఎమ్ కాలనీకి చెందిన వెంపాడ స్తుతయ్య విజ్ఞప్తి చేశారు. వారసత్వంగా సంక్రమించిన భూమి మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేయగా వీఆర్వో తిరస్కరించారని, విచారించి తగిన చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలం, రామయోగి అగ్రహారానికి చెందిన నాగిరెడ్డి గొంగలయ్య కోరారు. ఆయా అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# వృద్ధురాలిపై దాడి : పది తులాల బంగారం దోపిడి

**హైదరాబాద్** సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్మాన్ఘాట్ లో ఒంటరిగా నివసిస్తున్న సుగుణ అనే 68 ఏళ్ల వృద్ధురాలిపై స్ప్రే తో దాడి చేసి సుమారు 10 తులాల బంగారం ఎత్తుకెళ్లిన ఘటన సంఘటనర్ పోలీస్ స్టేషన్లో జరిగింది. వృద్ధురాలికి పరిచయస్తు రాలైన సుమిత్ర అనే మహిళ మరో ఇద్దరితో కలిసి ఒంటరిగా ఉన్న వృద్ధురాలు ఇంటికి వెళ్లి ముఖంపై స్ప్రే తో దాడి చేసి అపస్మారక స్థితిలోకి చేరిన తర్వాత తన ఒంటిపై ఉన్న పది తులాల బంగారంతో ఉదాయించారు .వృద్ధురాలు ఫిర్యాదు మేరకు సుమిత్ర ను అదుపులోకి తీసుకున్న సరూర్నగర్ పోలీసులుచ ఇద్దరి కోసం గాలింపు చేపట్టారు...

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అజారుద్దీన్

**హైదరాబాద్** దేశంలో క్రికెట్ ఉన్నంత మోజు చెప్పలేనిది. అజారుద్దీన్ లాంటి గొప్ప వ్యక్తిని ఇండియా క్రికెట్ కు హైదరాబాద్ అందించిందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. వి హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా అండర్ 19 టీ–ట్వంటీ క్రికెట్ ఛాంపియన్షిప్ ను క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అంబర్పేట్ వాటర్ వర్క్స్ గ్రౌండ్ లో టోర్నమెంట్ కు మహ్మద్ అజారుద్దీన్ హజరై హైదరాబాద్, బెంగళూరు టీంలకు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అజారుద్దీన్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, అంబర్పేట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోతా రోహిత్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా మహేష్ కుమార్ గౌడ్ హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్, ఎమ్మెల్యే శ్రీ గణేష్, రోహిన్ రెడ్డి కొద్దిసేపు క్రికెట్ ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్, వి హనుమంతరావు మాట్లాడుతూ ఆటలకు ఆదరణ చాలా ఉందనీ, ఆటల పట్ల సీఎంకు చాలా మక్కువ ఉందన్నారు. సీఎం ఆటలకు ఎక్కువ ఆదరణ ఇస్తున్నారు విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ముఖ్యమని, విద్యార్థులకు శారీరక శ్రమ లేక మానసికంగా ఎదగలేకపోతున్నారన్నారు. క్రీడలు ఆడితేనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.

## ఏడు గేదేల చోరీ

వికారాబాద్ పరిగి మున్సిపల్ పరిధిలో పశువుల దొంగలు రెచ్చిపోయారు. మల్కాపూర్ శివారులో ఒ పొలం వద్ద ఉన్న షెడ్డులోంచి ఏకంగా ఏడు గేదేలను చోరీ చేసారు. బుధవారం ఉదయం పాలు పితకడానికి వచ్చి చూడగా గేదేలు లేకపోవడంతో రైతు అవాక్కైయాడు. ఓ భారీ వాహనం ఆ ప్రాతంలో తిరిగినట్టు ఆనవాళ్లు గుర్తించారు. పశువుల మెడలకు ఉన్న తాళ్ళను కోసి చోరీ చేసినట్లు గుర్తించారు. పాడి రైతు శివానంద్ పోలీసులు ఫిర్యాదు చేసాడు. గేదేల విలువ దాదాపు ఏడు లక్షలు ఉంటుందంటున్నాడు.

## సీఎస్కే ల్యాబ్‌పై అధికారుల దాడి

**– పరారీలో ల్యాబ్ ఓనర్**

**హైదరాబాద్** మంగళవారం అర్ధరాత్రి కాచిగూడ లోని సీఎస్కే ల్యాబ్స్ పై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు, ఈస్ట్ జోన్ పోలీసులు, క్లూస్ టీమ్ సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ల్యాబ్ లోని సిబ్బందిని ప్రశ్నించి మేకలు, గొర్రెల రక్తం నిల్వలు, కొనుగోలు పత్రాలు, ఇతర రికార్డు లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ దందాలో కీలక సూత్రధారిగా భావిస్తున్న సీఎస్కే ల్యాబ్ ఓనర్ నికేశ్ రెండు రోజుల ముందే పారిపోయాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. నికేశ్ దొరికితే ఈ దందాలో ఇంకా ఎవరెవరున్నారనేది బయటపడే అవకాశం ఉంది.

## తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైకాపా కో ఆర్డినేటర్ గా వడ్డి రఘురామ్ నాయుడు

**వడ్డి రఘురామ్ నివాసం వద్ద పార్టీ శ్రేణులు, అభిమానుల సంబరాలు**



**తాడేపల్లిగూడెం** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ గా మాజీ ఆక్వాకల్చర్ కార్పొరేషన్ చైర్మన్ (క్యాబినెట్ ర్యాంక్), ప్రస్తుత వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం (ఆక్వాకల్చర్) వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డి రఘురామ్ నాయుడు ని నియమిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఈరోజు అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా సవిత్రు పేటలోని వడ్డి రఘురామ్ నివాసం వద్ద ఆయన అభిమానులు, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని సంబరాలు చేసుకున్నారు. వడ్డి రఘురామ్ నాయకత్వం వర్ధిల్లాలి, జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తనను నమ్మి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. జగన్మోహన్ రెడ్డి తనమీద నమ్మకం ఉంచి, తనకు ఇచ్చిన బాధ్యతను పూర్తి బాధ్యతతో స్వీకరించి తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలంగా చేసే విధంగా ప్రతీ కార్యకర్త తలెత్తుకుని తిరిగే విధంగా చేసేందుకు కృషి చేస్తానన్నారు. వైసీపీ కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అంతా ఒక తాటిమీదకి వచ్చే విధంగా అందరిని కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ పెద్దఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టుకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**పోలవరం** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం పోలవరం ప్రాజెక్టుకు చేరుకున్నారు. అయనకు పోలవరం ప్రాజెక్టు హెలిపాడ్ వద్ద మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు. అంతకుముందు ఏరియల్ విజిట్ ద్వారా పోలవరం ప్రాజెక్టులో పనుల పురోగతిని సీఎం వీక్షించారు. వ్యూ పాయింట్ నుంచి స్పిల్ వే సహా మొత్తం ప్రాజెక్టును పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్ సహా ఇతర నిర్మాణాలను అయన పరిశీలించారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**విద్యార్థులకు 'అరైవ్ అలైవ్'**

**గోదావరిఖని:** స్థానిక మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు 'అరైవ్ అలైవ్' అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి.ఐ. రాజేశ్వరరావు మరియు ఎస్.ఐ. హరి శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, రహదారి భద్రతా నియమాలను పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంతో ముఖ్యమని వారు హితవు పలికారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, వారు తమ కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరారు. పోలీసు అధికారుల అమూల్యమైన సూచనలతో ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా సాగి, విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రబ్బీ సాగుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**జయశంకర్ భూపాలపల్లి.** రబీ సాగుకు నీటి లభ్యత, ఎరువుల సరఫరాపై ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం మొక్కజొన్న 29 వేల ఎకరాలు, వరి 97,570 ఎకరాల్లో సాగవుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. యూరియా కొరత లేదని స్పష్టం చేస్తూ, ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. విత్తనాలు, ఎరువుల అందుబాటును నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,600 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, అవసరాన్ని బట్టి ఎప్పటికప్పుడు ఇండెంట్లు పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా రద్దీ నియంత్రణకు అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే ఒకేసారి కాకుండా విడతల వారీగా యూరియా పంపిణీ చేయాలని తెలిపారు. వేసవి కాలంలో మైనర్, మేజర్ నీటి వనరుల కింద పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలపై వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఇరిగేషన్ అధికారులు బసవ ప్రసాద్, తిరుపతిరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఇరిగేషన్ డీఈలు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాను తీసివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి

**– వాడలో తిరిగితే మున్సిపల్ అధికారుల అలసత్వం కనిపిస్తుంది...**

**– మాజీ ఎమ్మెల్యే గండ్ర**

**జయశంకర్ భూపాలపల్లి.** బస్తీబాటకార్యక్రమంలో భాగంగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు కార్లమార్క్స్ కాలనీ లో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...భూపాలపల్లి ప్రాంతంలో గతంలో మంచినీటి సమస్య ఏ స్థాయిలో ఉందో అందరికీ తెలుసు. ఆ పరిస్థితిని గమనించి, పూర్తి స్థాయిలో సమస్యకు పరిష్కారం చూపిన నాయకత్వం కేసిఆర్ దే అని చెప్పక తప్పదు. ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన గోదావరి జలాలు అందుతున్నాయంటే, అది కేసిఆర్ దూరదృష్టి గల పాలన ఫలితం. అదే విధంగా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాను ప్రతి ఇంటికీ అందించిన ఘనత కూడా కేసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుంది.కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేసిన ప్రభుత్వం ఇది.ఒకప్పుడు చిన్న గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న భూపాలపల్లి ఈరోజు జిల్లా స్థాయికి ఎదగడం, ఒక ఎస్పీ, ఒక కలెక్టర్‌తో పరిపాలన కొనసాగించగలగడం ఇవన్నీ కేసిఆర్ పాలనలో సాధ్యమయ్యాయి. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విజ్ఞులైన భూపాలపల్లి పట్టణ ప్రజలు, జిల్లా ప్రజలు గమనించాలి. ఇలాంటి ప్రజావిరుద్ధ నిర్ణయాలకు భూపాలపల్లి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఈరోజు ఎంతైనా ఉంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 33 జిల్లాలు ఏర్పాటు చేసి ఇప్పటికే పది సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇంత కాలం తర్వాత మళ్లీ జిల్లాలపై కొత్త ముచ్చట్లు ఎందుకు తెరపైకి తెస్తున్నారు? దీని వెనుక ఉద్దేశ్యం ఏమిటి? అనే ప్రశ్నలకు ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేయాల్సిన అవసరం ఉందని భూపాలపల్లి ప్రజలు గుర్తు చేస్తున్నారు.ఎన్నికల సమయంలో గెలవడం కోసం ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు.అవన్నీ ఈరోజు అమలయ్యాయా అని ప్రజలు ఆలోచించాలి.ఇక్కడ ఉన్నా ఆడబిడ్డలను అడుగుతున్న నెలకు రూ.2500 ఇస్తామని చెప్పిర్రు కదా, ఇప్పటివరకు ఆ హామీ నెరవేరిందా?వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని ప్రకటించారు, అది ఎక్కడ అమలైంది...? హామీలు ఇవ్వడం కాదు వాటిని అమలు చేయడమే అసలైన పాలన.భూపాలపల్లి ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు, అవసరమైతే సరైన సమయం లో సరైన సమాధానం ప్రజాస్వామ్య బద్ధంగా బదులు ఇస్తారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.నేను ఇక్కడ మాటలతో కాలయాపన చేయడానికి రాలేదు.వాస్తవాలను మీకు చెప్పడం కొరకు వచ్చా..మన ముందే మీడియా మిత్రులు ఉన్నారు. ప్రజల గొంతును బయటకు తీసుకెళ్లే బాధ్యత ఈరోజు మీడియాపై కూడా ఉంది. ఈరోజు ప్రజల సమస్యలకు ఏ విధమైన పరిష్కారం చేయకుండా, అహంకారంతో, దురహంకార ధోరణితో పాలన సాగిస్తే ఈ నియోజకవర్గంలో వ్యవస్థ నడవదు అని స్పష్టంగా హెచ్చరిస్తున్నాం.ప్రజలను నిర్లక్ష్యం చేసి పాలన కొనసాగించడం ఇక సాధ్యం కాదు.రేపో మాపో మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి ఇక్కడ ఉన్నా కొంతమంది నాయకులు ఇందిరమ్మ ఇళ్ళ లిస్ట్, పెన్షన్ లిస్ట్ తయారు చేసుకోని ఇగో ఎమ్మెల్యే సార్ సంతకం పెట్టిండు ఇగ మాకు ఓటు వేస్తే ఈ లిస్టులో పేరు ఉంటది లేదంటే నీకు ఏ పథకం రాదు అని బెదిరిస్తారు.మీరు భయపడవద్దు వచ్చిన వాళ్ళని గల్లా పట్టి గత రెండు ఏండ్లుగా ఎందుకు చేయలేదని మీరు ప్రశ్నించాల్సిన అవసరం ఉంది.అందుకే సోదర సోదరీమణులు ఈ విషయంపై ఆలోచన చేయాలి.ఈ 24వ వార్డులో గతంలో సీలింగ్ సర్ప్లస్ భూముల్లో మీరు అందరూ ఇళ్లను నిర్మించుకున్న సమయంలో, నేను ప్రభుత్వంతో పోరాడి మీ అందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ జరిగేలా చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. ఆ పోరాటాల ఫలితంగానే ఈ రోజు మీ హక్కులు మీకు వచ్చాయి, ఈ కాలనీలో మంచి అభివృద్ధి చెందడంతో పాటు మీ భూములకు మంచి ధరలు ఉన్నాయి. కాబట్టి అందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని ఆలోచన చేయాలి.కేసీఆర్ తెలంగాణ హక్కుల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేసి భూపాలపల్లి వంటి మారుమూల ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఈ రోజు భూపాలపల్లి జిల్లాలో అభివృద్ధి ఎలా ఉందో ప్రతి ఒక్కరూ వచ్చి చూడవచ్చు.కలెక్టర్ కార్యాలయం కావచ్చు, డిగ్రీ కళాశాల కావచ్చు, జూనియర్ కళాశాల కావచ్చు, అంతేకాదు ఒక మెడికల్ కాలేజ్ కూడా భూపాలపల్లి వంటి మారుమూల ప్రాంతానికి రావడం అంటే ఇది చిన్న విషయం కాదు. గతంలో కేవలం ఒక సెంటర్‌గా ఉన్న భూపాలపల్లి, ఈ రోజు సూపర్ స్పెషాలిటీ డాక్టర్లతో కూడిన వైద్య సేవలు అందించే స్థాయికి ఎదిగింది.ఇలాంటి గొప్ప విద్యా వైద్య సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమయ్యాయి అనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.కాబట్టి మీరందరూ కూడా ఒకసారి ఆలోచన చేయాలి. గతంలో మొదలై ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మీకందరికీ తెలుసు. ఈ రోజు అంబేద్కర్ సెంటర్‌లో జరుగుతున్న కార్యక్రమాలను, అలాగే ఈనాడు పత్రికలో వచ్చిన వార్తలను గమనించాలి.భూపాలపల్లి పట్టణాభివృద్ధి కోసం నేను తెచ్చిన నిధులకు శంకుస్థాపనలు వేస్తావ్, టెండర్ పిలిచి పనులు ప్రారంభం అయిన వాటిని నీకు కాంట్రాక్టర్ మర్యాద చేయలేదని ఆ పనులు క్యాన్సిల్ చేసి నీ ఊరికి తీసుకెళ్ళి పట్టణాభివృద్ధిని అడ్డుకుంటున్నావ్.

నిజంగా భూపాలపల్లిని అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉంటే, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కొత్త నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్.ఈ రోజు ఈ ప్రభుత్వంలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు. వ్యవసాయం చేసుకునే రైతులకు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారు.సాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు కూడా రైతులను వేధిస్తున్నాయి.
ఈ కష్టాలు పోవాలంటే రైతుబంధు పథకం మళ్లీ అమలులోకి రావాలి అంటే, ఈ రోజు అధికార పార్టీ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు కాబట్టి రైతులకు న్యాయం జరగాలంటే అధికార పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అందుకే ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్‌ను, కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచాలి. అప్పుడే రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.అదే విధంగా మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలయ్యేలా చేసేందుకు భారత రాష్ట్ర సమితి పార్టీ ఎప్పుడు ప్రజలకి అండగా ఉంటుంది అని అన్నారు.

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిపై విమర్శలను ఖండించిన బీఆర్ఎస్ నేతలు

**అల్వాల్** అల్వాల్ బీజేపీ నాయకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అల్వాల్ బిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.అల్వాల్ బీజేపీ నాయకులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై చేసిన విమర్శలను ఖండిస్తూ అల్వాల్ బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం నుండి నిధుల సమీకరణకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ఎంతగానో ఉందని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యల పై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విక్రమార్కుడిలా నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. రైల్వే వలయంలోని సమస్యల పరిష్కారానికి ఆర్ యూ బి కోసం కృషి చేసారని కేంద్రం నుండి నిధులు సమీకరించి అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఏదైనా అనుమానం ఉంటే డిబేట్ కి సిద్ధం అని తెలిపారు.బీజేపీ నాయకులు నిజాలు తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడొద్దని హెచ్చరించారు. ఎమ్మెల్యే గురించి తప్పుగా మాట్లాడితే దేనికైనా సిద్ధం అని బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్లో దొరికితే పనిష్మెంట్ ఇదే!

**హైదరాబాద్** గత నెల 31న మైత్రివనం జంక్షన్ వద్ద జరిగిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారు నేడు సామాజిక సేవలో పాల్గొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు మొత్తం 18 మంది శిక్ష విధించారు. ఇందులో భాగంగా మైత్రివనం వద్ద సామాజిక సేవ చేస్తున్నారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పోలీసులు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**– జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. స్వాములు.**

**కొత్తపల్లి:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా 3వ మహాసభలు జనవరి 10న పాములపాడు లో జరుగుతున్నాయి ఈ మహాసభలలో ఉపాధి వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు పిలుపునిచ్చారు బుధవారం నాడు మండలంలోని వీరాపురం గ్రామంలో ఉపాధి కూలీలకు జిల్లా మహాసభల కరపత్రాలను పంపిణీ చేసి పనులను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం 1934లో పుచ్చలపల్లి సుందరయ్య గారు ఏర్పాటుచేసి కూలీరెట్ల పెంపు కొరకు సాగు భూములు ఇళ్ల స్థలాల కొరకు సామాజిక సమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలను చేసిందని దేశవ్యాప్తంగా కోటి సభ్యత్వం కలిగిన అతిపెద్ద సంఘంగా అవతరించిందన్నారు

వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల వల్ల వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ఆస్థానంలో వి బి జి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి కూలీలకు తీరని ద్రోహం చేస్తుందని ఆరోపించారు కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తుందని ఉపాధి హామీని కాపాడుకునేందుకు ఈ మహాసభలలో కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గ్రామీణ పేదలకు మూడు సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీ మరిచిపోయిందని విమర్శించారు ఎస్సీ ఎస్టీ బీసీలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి చేయూతనివ్వాల్సిన ప్రభుత్వం వారి సంక్షేమాన్ని మర్చిపోయిందని ఆరోపించారు ఈ మహాసభలలో భూమి ఉపాధి కూలి రేట్ల పెంపు సామాజిక సమస్యల పరిష్కారం కోసం పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఈ మహాసభలలో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు

## రుణ మాఫీ చేయట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన రైతు

హైదరాబాద్ రూ.2 లక్షల లోపు రుణం ఉన్నవారికి రుణమాఫీ చేస్తున్నట్లు జీవో విడుదల చేసినా తనకు రుణమాఫీ కాలేదనిఒక రైతు హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసాడు. .యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో తనకున్న వ్యవసాయ భూమిపై, అరూర్ గ్రామంలోని కెనరా బ్యాంకులో నరసింహారెడ్డి అనే రైతు రూ.1.50 లక్షల రుణం తీసుకున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ చేస్తున్నట్లు జీవో 567 విడుదల చేసిందని, కానీ తన రుణం మాఫీ కాలేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసాడు.
కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం తరపు న్యాయవాది సమయం కోరడంతో కోర్టు విచారణ వాయిదా వేసింది.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి**

**బద్వేలు** రైతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు ఎటువంటి భూ సమస్యలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తోందని బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి తెలిపారు. కలసపాడు మండలం పెండ్లిమర్రి పంచాయతీలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా కలసపాడు మండలంలో సుమారు 4000 పాసుపుస్తకాలు వచ్చాయని తెలిపారు. కొన్ని చోట్ల ఆధార్ తప్పిదాల వల్ల కొన్ని నిలిచిపోయాయని, ప్రతి రైతుకు పాసుపుస్తకం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండలంలోని 25 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ జరుగుతుండగా, ఇప్పటికే 15 గ్రామాల్లో పూర్తయిందని, మిగిలిన 9 గ్రామాల్లో కూడా త్వరలోనే పూర్తి చేసి పట్టాలు అందజేస్తామన్నారు.ప్రతినెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన ఈ కొత్త పుస్తకాల్లో తప్పులు ఉంటే వెంటనే సవరించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అనంతరం రైతులకు పాసుపుస్తకాలను అందజేశారు.పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధురవాణి గారు, ఏపీ రోడ్డు రవాణా డైరెక్టర్ సాధనకోట రంతు గారు, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోసన్న , బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ నాగేంద్ర , సీతా వెంకటసుబ్బయ్య , కలసపాడు టిడిపి ఉపాధ్యక్షుడు పట్టాభి రెడ్డి , ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి చిన్న రంగారెడ్డి , రాచెరువు నీటి సంఘం అధ్యక్షుడు అన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి , మామిళ్ళపల్లె మన్యం మల్లికార్జున రెడ్డి , పెండ్లిమర్రి టిడిపి నాయకులు లక్ష్మీరెడ్డి , వెంకట్రామిరెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , యువ నాయకుడు శ్రావణ్ కుమార్ రెడ్డి , తెల్లపాడు రోసి రెడ్డి, తంబళ్లపల్లె ఉమామహేశ్వర్రు, డీలర్ దాదా , పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి , డిప్యూటీ తహసీల్దార్ మోహనరాజు, ఆర్ఐ సింధుజ , వీఆర్వో వేణు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితమైన ఆహారం ప్రజలకు అందేలా పర్యవేక్షణ చేయాలి




**సిద్దిపేట** సురక్షితమైన ఆహారం ప్రజలకు అందేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సురక్షితమైన మంచి ఆహారాన్ని ప్రజలకు అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలలో పనిచేసే వంట వారికి, చిన్న పిల్లలకు ఆహారం అందించే అంగన్వాడి కార్యకర్తలకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనం అందించే వారికి, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సదస్సులను నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా గల హోటల్స్, రెస్టారెంట్లు ఇతర ఆహర వ్యాపారులు విధిగా అనుమతులు పొంది నియమ నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. తనిఖీలలో భాగంగా నిత్యవసర పాలు, నూనెలు ఇతర పదార్థాలు తప్పనిసరిగా క్షుణ్ణంగా తనిఖీ చేసి వారి మీద శాఖ పరిరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారి ద్వారా ఇంకా ఎక్కువమందికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆహారం చాలా ముఖ్య పాత్ర పోషిస్తున్నందున అధికారులు, ఆహార వ్యాపారులు ఇతర సంస్థలు నియమ నిబంధనలు పాటించి మంచి సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్టీవో రామ్మూర్తి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పి.అమృత శ్రీ. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఫుడ్ సేఫ్టీ అధికారి జయరాం, జిల్లా సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## శంకరంపేట్-ఏ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ శంకరంపేట్–ఏ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోని వాహనాలను పరిశీలించినా అనంతరం కేసు రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. సిబ్బందికి కేటాయించిన పరికరాలు, స్టేషన్ రికార్డులు సమగ్రంగా సమీక్షంచారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, గ్రామాలలో ప్రజలకు సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ, మహిళల భద్రత, షీ టీం సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వేగంగా, నాణ్యతతో విచారణలు నిర్వహించాలని, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా కృషి చేయాలని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింక్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా, సిబ్బంది పిల్లల చదువుల విషయమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎసై ప్రవీణ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పాజీ పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా పై నమ్మకం తో సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒక్కరి క్షమమే ద్యేయంగా కృషి చేస్తానని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) స్పష్టం చేశారు. బుధవారం అప్పాజిపల్లి గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణలో చారి హాస్పిటల్ మెదక్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య క్యాంపుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చిన వారికీ డాక్టర్ లు రమణారెడ్డి, హరిప్రియ లు బీపీ షుగర్ థైరాయిడ్ పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణి చేశారు. అవసరమైన మెరుగైన చికిత్స కోసం మెదక్ కు తరలిస్తున్నట్లు సర్పంచ్ నాయిని వెంకగౌడ్ (గజినీ )పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ నర్సింలు, వార్డ్ మెంబెర్స్ సదాల నర్సిములు, కదూరి సుశీల, రామాంజం, వీరేషం, గ్రామ ప్రజలు అక్కమ్మ కిషన్, చింతల షేకులు, సదాల వెంకటేశం,తదితరులు ఉన్నారు.

## ఆత్మవిశ్వాసం, ధైర్యం ,ఆశ అనేది కలిగి ఉన్నప్పుడే వారు ఉన్నత స్థాయికి ఎదగగలరు



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కు సమీపంలో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అందుల వనరుల కేంద్రం ఆవరణలో అంధుల జీవనజ్యోతి, అక్షర ప్రదాత, బ్రెయిలీ లిపి నిర్మాత డాక్టర్ లూయి బ్రెయిలీ217వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షమ అధికారిని రసూల్ బి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ , నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూయి బ్రెయిలీ ఒక లిపి కాదని అందుల ఆశాజ్యోతి గా మహోన్నత మార్గానికి శ్రీకారం చుట్టారని వారు పేర్కొన్నారు. అందుల అభ్యున్నతికి అందత్వమనేది ఒక అడ్డు కాదని వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారిలో ఆత్మవిశ్వాసం కల్పించే దిశగా తన తండ్రి ప్రోత్సాహం ద్వారా లిపిని తయారు చేయడం జరిగిందని తెలిపారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలు చెప్పడం జరిగిందని కళ్ళులేకున్నప్పటికీ ప్రపంచాన్ని ఏ విధంగా చూడడం అనేది ఆయన ఆలోచన ద్వారా బ్రెయిలీ లిపి లిఖించేందుకు ముందుకు రావడం జరిగిందని చెప్పారు. ఎప్పుడైతే ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ ఎవరు కూడా నిరాశ లకు గురి కాకుండా ఉండేందుకు ఆత్మవిశ్వాసం ధైర్యం ఆశ అనేది కలిగి ఉన్నప్పుడే వారు ఉన్నత స్థాయికి కచ్చితంగా ఎదగడం జరుగుతుందని తెలిపారు.అలాగే స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి , కార్యదర్శి సిద్దయ్య , స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బంది , జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ ప్రతి ఒక్కరి సహకారంతో స్నేహా సొసైటీ దివ్యాంగ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, అర్బన్ సిడిపిఓ సౌందర్య, అంద ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సాయన్న , అధ్యక్షుడు సాగర్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆరోగ్య రాజు మరియు 100 నిరుద్యోగుల సంఘం అధ్యక్షడు ఇలియాజుద్దీన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపి సాయి చైతన్య స్నేహ సొసైటీ క్యాలెండర్ ను వి సి ఈ ఏ ఆవిష్కరించారు. అంద విద్యార్థిని రజిని స్నేహ సొసైటీ పాఠశాలకు 50 వేల విలువైన క్లాస్ రూమ్ బెంచీలను విరాళంగా అందించారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికలపై అధికార కాంగ్రెస్ పార్టీ సమాయత్తం

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహిస్తారన్న వార్తల నేపథ్యంలో బుధవారం ఆర్మూర్ పట్టణం "సి" కన్వెన్షన్ హల్ లో సమావేశం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు సాయి బాబా గౌడ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షలు కాటిపల్లి నగేష్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఏబి చిన్నా ,మార చంద్రమోహన్ , ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షలు నగేష్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాల్టీల్లో వార్డుల అభ్యర్థుల ఎంపిక, విజయం సాధించేందుకు తీసుకోవాల్సిన కార్యాచరణ,ఎన్నికల నిర్వహణపైనా చర్చించారు.వార్డు అభ్యర్థుల ఎంపికను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకోసం ప్రతి వార్డులో,ముగ్గురి చొప్పున అభ్యర్థుల ప్రతిపాదనలను స్వీకరించి ఒకసర్వే నిర్వహించి సరైన అభ్యర్థులను ఎంపిక చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థుల పేర్లను డీసీసీలు, టీపీసీసీలకు పంపిస్తే తుది జాబితాను ప్రకటిస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్లు సంజయ్ సింగ్ బబ్లు , పండిత్ పవన్ ,అయ్యప్ప శ్రీనివాస్ ,మాజీ వైస్ చైర్మన్లు లింగ గౌడ్ ,మున్నా భాయ్ ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మరియు ఇస్సాపల్లి సర్పంచ్ విఠం జీవన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ శ్రీనివాస్ , మహమూద్ అలీ ,జాంబీ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ సత్యం పాల్గొన్నారు.



## "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ " కార్యక్రమం

**– సైబర్ నేరాల అవగాహన**




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఆరు వారాల పాటు నిర్వహిస్తున్న "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ " సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో భాగంగా, ఆరవ వారం అంశంగా "మహిళా రక్షణ ఉ పిల్లల సంరక్షణ" పై కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, నిజామాబాద్ లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా సాయి శ్రీ, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, టీజీసీఎస్బి , హైదరాబాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొని సైబర్ నేరాల నివారణ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు తాజా సైబర్ నేరాల ధోరణులు, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ప్రాధాన్యత, అలాగే గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేయడం వల్ల కలిగే లాభాలు వివరించబడ్డాయి. మహిళలు , పిల్లలపై జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా డేటింగ్ యాప్ మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్ మోసాలు , సీఎస్ఈఏఎమ్ సంబంధిత మోసాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బస్వరెడ్డి, ఏడీసీపీ, నిజామాబాద్ వెంకటేశ్వర రావు డీఎస్పీ, సీసీపీఎస్, నిజామాబాద్ రాజా వెంకటరెడ్డి ఏసీపీ, నిజామాబాద్ టౌన్, సీసీపీఎస్ ఎస్ఐ, సిబ్బంది, మక్లూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు.అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్‌పై ఒక నాటికను ప్రదర్శించి, ఇటువంటి మోసాలు ఎలా జరుగుతాయో , వాటిని ఎలా నివారించాలో స్పష్టంగా తెలియజేశారు.

## సమాజాన్ని ఉన్నతీకరించడంలో విద్యదే కీలకమైన పాత్ర




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలను బుధవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్టారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యను ఉన్నతీకరించే ప్రయత్నంలో విశ్వవిద్యాయాలు సంస్కరణలు చేపడుతున్నాయి. ఉన్న సమస్యలను అధిగమిస్తూ వ్యవస్థలో మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నామని, ఎన్.ఈ.పి. ఆధారంగా విద్యార్థి కేంద్రీకంగా విద్యలో గుణాత్మకమైన మార్పుల కోసమే డిగ్రీ, పి.జి. పాఠ్యప్రణాళికల మార్పులు చేపడుతున్నామని, రీసెర్చ్ అవార్డ్స్, లెర్నింగ్ మెటీరియల్స్, సెంటర్ ఫర్ ఫ్లెన్స్, పీర్ రివ్యూడ్ జర్నల్స్ తదితర అంశాలను రూపొందించి వెబ్సైట్లో పొందుపరచమని, అధ్యాపకులు మరింత కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రంగరత్నం, పిఆర్ఓ దండు స్వామి, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ రామస్వామి, అధ్యాపకులు రంజిత, వినయ్ కుమార్, ముత్తెన్న, చంద్రశేఖర్, జయప్రసాద్, రామకృష్ణ, రమేష్ గౌడ్, బాలమణి, పూర్ణ చందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని మరియు ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 35 (28 చెక్కులు 7 ఒూఅలను) మంది లబ్ధిదారులకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రూ.34,11,275/– (ముప్పై నాలుగు లక్షల పదకొండు వేల రెండు వందల డెబ్బై ఐదు) రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఇప్పటి వరకు 545 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా రూ. 5,32,25,261/– (ఐదు కోట్ల ముప్పై రెండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల అరవై ఒక్క) రూపాయలను చెక్కుల రూపంలో యరపతినేని అందజేశారు.

## కార్మిక - ప్రజల హక్కుల కోసం సీపీఎం పోరాటం

**– సీపీఎం పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి : కడారి రాములు**

**– సిపిఐ శతాబ్ది సభ గోడప్రతి ఆవిష్కరణ**




వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని మహంకాళీ చౌరస్తాలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "శతాబ్ది బహిరంగ సభ "పోస్టర్‌ను బుధవారం సీపీఎం పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి కడారి రాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్, బిజీఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే శతాబ్ది సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ, ప్రజా ఉద్యమాలతోనే హక్కులు సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్జ వేణు, పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు సహా పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

**– ప్రముఖ సామాజిక వేత్త, టీఎల్ యువసేన అధినేత : తూడి లచ్చన్న ముదిరాజ్**

**– సర్పంచ్ నల్ల మోహన్ ముదిరాజ్ కు లచ్చన్న ఘన సన్మానం – శుభాకాంక్షలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్ర గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో సర్పంచిగా గెలుపొందిన నల్ల మోహన్ ముదిరాజ్‌ను బుధవారం ప్రముఖ సామాజిక వేత్త, టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న ముదిరాజ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లచ్చన్న ముదిరాజ్ మాట్లాడుతూ, "గ్రామ ప్రజల విశ్వాసాన్ని భారీ మెజార్టీతో గెలుపుగా మలిచిన నల్ల మోహన్ ముదిరాజ్ విజయం అభినందనీయం. సర్పంచిగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేసి, తాగునీరు,పారిశుధ్యం, రహదారులు,విద్య వంటి మౌళిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, పారదర్శక పాలన అందిస్తే గ్రామం అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తుంది. యువత భాగస్వామ్యంతో సమిష్టి కృషి ద్వారా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి" అని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువసేన నాయకులు, అభిమానులు పాల్గొని నూతన సర్పంచికి అభినందనలు తెలిపారు.

## మానేరు ముంపు పరిహారంలో అక్రమాలు

### సీఎం రేవంత్‌రెడ్డికి వినతి

**– పొందిన నిర్వాసితుల పట్టా, ప్యాకేజీలను రద్దు చేయాలి**

**– నీలోజిపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లాధ్యక్షులు : కూస రవీందర్**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామం,కొదురుపాక మధ్య మానేరు జలాశయం నిర్మాణంలో భాగంగా గ్రామం ముంపునకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిర్వాసితులకు ప్రభుత్వం అందిస్తున్న పరిహార ప్యాకేజీల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కో–బ్రదర్ జోగినిపల్లి రవీందర్ రావు తనయుడు సంతోష్ రావు, కుమార్తె సౌమ్య (పెద్దూర్ఉసిరిసిల్ల వాస్తవ్యులు)తో పాటు గంద్ర రమణారావు లు అక్రమంగా నిర్వాసితుల పట్టాలు, పరిహార ప్యాకేజీలు పొందారని నీలోజిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ ఆరోపించారు.ఈ అక్రమాలపై ప్రభుత్వం వెంటనే క్షత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, అక్రమంగా జారీ చేసిన పట్టాలు, ప్యాకేజీలను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సీఎం ను కోరారు.

## ఎమ్మెల్యే సత్యం కృషితో

# మార్కెట్ యార్డుకు నిధులు విడుదల

- బోయినిపల్లి మార్కెట్ యార్డు అభివృద్ధికి రూ.14 లక్షల నిధులు
- బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ : బోయిని ఎల్లేష్ యాదవ్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్ యార్డు అభివృద్ధి, మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ. 14 లక్షల నిధులను మంజూరు చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ వెల్లడించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతో ఈ నిధులకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయని ఆయన తెలిపారు. మంజూరైన నిధులతో మార్కెట్ యార్డులో కూలిపోయిన ప్రహరీ గోడను తిరిగి నిర్మించడంతో పాటు, మార్కెట్ యార్డు కార్యాలయ భవనంలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ పనుల ద్వారా రైతులు, వ్యాపారులకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించడంతో పాటు మార్కెట్ యార్డు సౌకర్యవంతంగా మారనుందని చెప్పారు. నిధుల విడుదలపై ఆనందం వ్యక్తం చేసిన చైర్మన్ ఎల్లేష్ యాదవ్‌తో పాటు వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

# శక్తి నిల్వపై విస్తృత శోధన

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో వెల్లడించిన ఏఆర్ సీఐ శాస్త్రవేత్త డాక్టర్ బులుసు శారద



పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్) శక్తి నిల్వ పదార్థాలు, పరికరాలపై అధునాతన పరిశోధనలు కొనసాగుతున్నాయని, ఇది క్రమంగా బ్యాటరీలు, సూపర్-పాసిటర్లలో ఆవిష్కరణలకు దారితీస్తాయని భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగంలోని స్వయం ప్రతిపత్తి కలిగిన- పౌడర్ మెటలర్జీ నూతన పదార్థాల కోసం అంతర్జాతీయ అధునాతన పరిశోధనా కేంద్రం (ఏఆర్ సీఐ) శాస్త్రవేత్త డాక్టర్ బులుసు వి.శారద తెలియజేశారు. అధునాతన పదార్థాలు, బ్యాటరీల కేంద్రం (సీఏఎంబీ) విభాగాధిపతి అయిన ఆమె గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో 'బ్యాటరీలపై అధునాతన పరిశోధనలు, ఆవిష్కరణలు' అనే అంశంపై బుధవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. 'సైద్ధాంతిక పరిశోధనను సాంకేతికతగా మార్చడం, దానిని భారతీయ పరిశ్రమలకు బదిలీ చేయడం' కార్యక్రమం కింద నిర్వహించిన ఈ ఉపన్యాసంలో, లిథియం-అయాన్, సోడియం-అయాన్, లిథియం-సల్ఫర్ బ్యాటరీలు, సూపర్-పాసిటర్లలోని వర్తమాన పురోగతుల గురించి డాక్టర్ శారద వివరించారు. నానో-నిర్మిత పదార్థాలు, అధునాతన తయారీ పద్ధతులతో పాటు, శక్తి సాంద్రత, భద్రత, సైక్లింగ్ స్థిరత్వం, అయాన్ రవాణా, తక్కువ ఖర్చులోని కీలక సవాళ్లు, ఆవిష్కరణల గురించి ఆమె చర్చించారు. అత్యంత ఖర్చుతో కూడుకున్నదైన కోబాల్ట్ రహిత కాథోడ్లు, సోడియం-అయాన్ బ్యాటరీలు, లిథియం-సల్ఫర్ వ్యవస్థలు, పౌచ్ సెల్ తయారీ వంటి బ్యాటరీ పదార్థాలలో ఏఆర్ సీఐలో కొనసాగుతున్న దేశీయ పరిశోధన కార్యక్రమాలను డాక్టర్ శారద వివరించారు. వాటి పారిశ్రామిక ఔచిత్యాన్ని, సాంకేతిక సంసిద్ధత స్థాయిలను నొక్కి చెప్పారు. ముఖ్యంగా ఈ ఉపన్యాసం, అధ్యాపకులకు స్థిరమైన శక్తి నిల్వ సాంకేతికతలపై విలువైన అంతర్దృష్టులను అందించింది. భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వంతో కలిసి గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బీ.వీ.ఆర్. టాటా గౌరవ అతిథిని సత్కరించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.ఎం. స్వరూప్ రాజు సమన్వయం చేశారు. పలువురు భౌతిక, రసాయన, గణిత శాస్త్ర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ హయాంలో

# విద్యుత్ చార్జీలు భగభగ



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ కూటమి అధికార ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు కళకళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు. ఎం సుబ్బయ్య గత అధికార పార్టీ వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలను 9సార్లు పెంచి ఈ రాష్ట్ర ప్రజల పైన భారం మోపి ప్రజలను అంధకారంలో నెట్టడం జరిగినది అలాగే సర్ చార్జీల పేరుతో ప్రతి మీటరుకు వెయ్యి రూపాయల నుండి 2000 రూపాయల వరకు వసూలు చేసి 4500 కోట్ల రూపాయలు పెనుబారం ప్రజల పై మోపడం జరిగింది విద్యుత్ ఛార్జీలు పెంచడం ద్వారా పేద ప్రజలు విద్యుత్ చార్జీలు కట్టుకోలేక చాలా ఇబ్బంది పడడం జరిగినది అలాగే గత వైసిపి అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ కొనుగోలు4.75 పైసలు ఉన్నదానిని5.19 పైసలకు గత వైసీపీ అధికార పార్టీ కొనడం జరిగినది అంటే దాదాపు 50 పైసలు పైన ఎగస్ట్రా పెట్టడం జరిగింది. ఈరోజు తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి ఇంటికి సర్ చార్జీలు 1000 రూపాయలు నుండి 2000 రూపాయల విద్యుత్ చార్జీలు 4,500 కోట్ల రూపాయలు పెనుబారాన్ని పేద ప్రజల కు తగ్గించి ఇవ్వడం జరిగింది అలాగే విద్యుత్ చార్జీలలో ప్రతి యూనిట్ కి 13 పైసలు విద్యుత్ చార్జీలపై తగ్గించి ఇవ్వడం జరిగినది దీనివల్ల పేద ప్రజలకు విద్యుత్ ఛార్జీల పెనుబారం తగ్గి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి హర్షద్వానాలు తెలియజేయడం జరిగినది. ఏం సుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వాక్యానించడం జరిగినది.

## పొడవైన జుట్టు కావాలా, ప్రయోగాలు అవసరం లేదు ఒక్కడ్రింక్ చాలు

# జుట్టు ఒత్తుగా పెరుగుతుందట, ఎలా తయారుచేయాలంటే



జుట్టుని పెంచుకోవాలని ఎవరికీ మాత్రం ఉండదు. కానీ.. ఎక్కడ అసలు పెరగడం.. కొద్దిగా పెరగడం కూడా కలగానే మారిపోయింది. దీనికి పోషకాహారం లోపం నుంచి మనం వాడే కెమికల్ ప్రోడక్ట్స్ వరకూ ఎన్నో కారణాలు ఉన్నాయి. ఇవన్నీ దూరమై జుట్టు పెరగాలంటే సరైన కేర్ తీసుకోవడమే కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు కూడా ఫాలో అవ్వాలి.మెడిసిన్ అలా కాకుండా ఏం చేస్తే చక్కగా, నేచురల్గా జుట్టు పెరుగుతుందో తెలుసుకోండి. మనం హెల్దీగా ఉండాలన్నా, మన జుట్టు ఆరోగ్యంగా ఉండాన్నా కూడా సరైన లైఫ్స్టైల్ అనేది చాలా బాగా హెల్ప్ చేస్తుంది. ఒత్తిడి, కెమికల్ ప్రోడక్ట్స్, సరిలేని కేర్ ఇలాంటి అన్నీ కారణాల వల్ల జుట్టు రాలడం పెరుగుతుంది. దీంతో పొడవైన జుట్టు అనేది చాలా మంది కలగానే మారిపోయింది. కొంతమంది పరిస్థితి ఎలా ఉందంటే జుట్టు రాలడం తగ్గి పెరగడానికి మందులు వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జుట్టు అనేది మన అందాన్ని మాత్రమే కాదు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ని కూడా ఎఫెక్ట్ చేస్తుంది. అందుకే, జుట్టు విషయంలో చాలా మంది జాగ్రత్తలు తీసుకుంటారు. అలానే మీరు కూడా మీ జుట్టుని కాపాడుకుని ఒత్తుగా పెంచుకునేందుకు ఆయుర్వేదాన్ని ఆశ్రయించొచ్చు. దీనికోసం యోగా గురు కైలాష్ బిష్ణోయ్ తన ఇన్స్టాగ్రామ్లో ఓ వీడియోని షేర్ చేసుకున్నారు. ఆయన ప్రకారం, ఓ చక్కని డ్రింక్ని తీసుకుంటే ఆటోమేటిగ్గా జుట్టు పెరుగుతుంది. మరి ఆ డ్రింక్ ఏంటో తెలుసుకోండి.

**డ్రింక్ తయారీకి కావాల్సిన పదార్థాలు**

**- ఆపిల్ ,దానిమ్మ, బీట్రూట్, క్యారెట్ ,ఉసిరి ,ఎలా తయారుచేయాలి..**

జుట్టు రాలడాన్ని తగ్గించే డ్రింక్ని తయారుచేయడం చాలా ఈజీ. దీనికోసం అన్నీ పదార్థాలను కూడా మిక్సీలో వేసి జ్యూస్లా తయారుచేయాలి. దీనిని రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగాలి. అయితే, డ్రింక్ని ఎట్టిపరిస్థితుల్లో కూడా వడగట్టొద్దు. మీ అవసరాలు, ఇష్టాన్ని బట్టి పరిమాణాన్ని అడ్జెస్ట్ చేసుకోవచ్చు.

### ఎలా పనిచేస్తుంది

ఇందులో వేసిన పదార్థాలన్నీ కూడా జుట్టుని హెల్దీగా చేసేవే. ప్రతీ పదార్థంలోనూ జుట్టుని పెంచే విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా హెయిర్ని స్ట్రాంగ్గా మార్చడమే కాకుండా బాడీ నుండి ట్యాక్సిన్ని బయటికి పంపిస్తాయి. దీని వల్ల మరో బెనిఫిట్ ఏంటంటే చర్మాన్ని కూడా మెరుగ్గా మారుస్తుంది. అందుకే, ఈ జ్యూస్ని రెగ్యులర్గా తీసుకోవచ్చు.

### ఏబిసి జ్యూస్లానే

సాధారణంగా, ఇప్పుడు పాపులర్ అయిన ఏబిసి జ్యూస్లానే ఇది కూడా. ఇందులో ఆపిల్, బీట్రూట్, క్యారెట్తో పాటు దానిమ్మ, ఉసిరికాయలు ఎక్స్ట్రా యాడ్ అయ్యాయి.
ఇవి రెండు కూడా జుట్టుని పెంచే పవర్ఫుల్ పదార్థాలుగా పనిచేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మంచివి. జుట్టు ఆరోగ్యం కూడా మెరుగ్గా మారుతుంది.



### జుట్టు ఒత్తుగా పెరగాలంటే ఏం చేయాలి.?

జుట్టు పెరగాలంటే డ్రింక్తో పాటు మంచి పోషకాహారం తీసుకోవాలి. మన డైట్ బ్యాలెన్స్ ఉండాలి. ప్రోటీన్, ఐరన్ ఫుడ్స్ తీసుకోవాలి. దీని వల్ల ఆరోగ్యంగా ఉంటాం. జుట్టు ఆరోగ్యం కూడా మెరుగుపడతుంది. ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఒత్తిడి కారణంగా జుట్టు ఎక్కువగా రాలుతుంది.
పొల్యూషన్లో తక్కువగా ఉంటూ కెమిల్ ప్రోడక్ట్స్ తక్కువగా వాడాలి. ఇలాంటి జాగ్రతల్ని తీసుకుంటే చాలా వరకూ జుట్టు సమస్యలు తగ్గి ఒత్తుగా పెరుగుతుంది.

## అక్రమ కేసు కోర్టు వాయిదాకి

## నాయకులతో కలిసి హాజరయ్యారు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో గత వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మధుసూదన్ రెడ్డి సారథ్యంలో పెట్టినటువంటి అక్రమ కేసు కోర్టు వాయిదాకి నాయకులతో కలిసి హాజరైన రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షులు రెడ్డివారి గురవారెడ్డి ఆ సందర్భంగా రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ గత వైసిపి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మా యువనేత జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత ఐటి విద్యా మంత్రివర్యులు నారా లోకేష్ అప్పటి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు తెలుసుకోవడానికి యువ గళం పాదయాత్ర ప్రారంభించడం జరిగింది వారు శ్రీకాళహస్తికి వచ్చిన సందర్భంగా అప్పటి ప్రభుత్వంలో శాసనసభ్యుడిగా ఉన్న మధుసూదన్ రెడ్డి మాపై అక్రమ కేసులను నమోదు చేయించడం దానికి సంభవించిన కోర్టు వాయిదాకి ఈరోజు హాజరవడం జరిగింది మరి సైకో పరిపాలన పోయిన మరి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో న్యాయ వ్యవస్థ మీద ఉన్న గౌరవంతో మేము ఈరోజుటికి కోర్టులకు హాజరవుతున్నామన్నారు మరి ఇటువంటి దుర్మార్గులను భవిష్యత్తులో కూడా వైసిపి లాంటి ప్రజా వ్యతిరేక విధానాలు చేసే పార్టీలను ప్రజలంతా కూడా తరిమికొట్టాల్సిన అవసరం ఉందని గురువారెడ్డి అన్నారు ఏది ఏమైనా చివరికి న్యాయం గెలుస్తుంది సత్యం జయిస్తుంది అనే దానిని నమ్ముకుని ముందుకు పోతున్నామన్నారు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి తో పాటు రాష్ట్ర కార్యదర్శి దసరదాచారి పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ మాజీ పార్లమెంటు కోశాధికారి కె రమేష్ పార్లమెంట్ పార్టీ రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు పార్లమెంట్ బీసీ కార్యవర్గ కార్యదర్శి భాస్కర్ గౌడ్ నివేజక వర్గం బీసీ ప్రధాన కార్యదర్శి ముని రాజా యాదవ్ పట్టణ యువత అధ్యక్షులు కిట్టు న్యాయవాదులు జై సారధి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డి చేతుల మీదుగా

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణి



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజమాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణ లో ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ మండలాలకు చెందిన 201కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ బీజేపీ వాళ్లు ఏం మిగిలించారు రైల్వేలు అమ్మిండ్రు,ఎయిర్పోర్ట్ అమ్మిండ్రు, మైన్స్ అమ్మేండ్రు ఇండియా ఫర్ సేల్ అన్నట్టుగా చేస్తున్నారు. కాబట్టి గమనించాలి కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాటమీద నిలబడుతుంది. ఎన్నికల్లో చెప్పిన విధంగా రెండు సంవత్సరాల్లో అన్ని హామీలు నెరవేరుస్తున్నాం అంతేకాకుండా చదువుకునే పిల్లలకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చిన, యువత గంజాయి మత్తులకు వైపు నడుస్తున్నారు. వారిని ఆపాలంటే స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినము టిఆర్ఎస్ గురించి మాట్లాడితే అసెంబ్లీలో కృష్ణ జలాల గురించి గోదావరి జలాల గురించి మాట్లాడదాం అంటే అసెంబ్లీలో ఉన్నారా పారిపోయారు మళ్లీ వచ్చేది కాంగ్రెస్ పార్టీ అందరూ గమనించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ శ్రీనివాస్ ఉప సర్పంచ్ శ్రీకాంత్, దర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజు వివిధ మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచులు ఎమ్మార్వో శాంత, ఎంపీడీవో లక్ష్మరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో విజన్ ఎన్జీవో

## ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం నాడు రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో విజన్ ఎన్జీవో ఆర్గనైజర్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పటల్ వారితో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్ , నాగేష్,గ్రామ పంచాయతీ సెక్రటరీ రమేష్ వార్డ్ నెంబర్లు శ్రీరాములు, నరేష్ , నక్క ప్రభు, అంతటి నవీన్ కుమార్,గ్రామ ప్రజలు పాల్గొని ఉచిత వైద్య శిబిరన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని తెలిపారు గ్రామంలో ఏ సమస్య ఉన్నదని తమ దృష్టికి తీసుకురావాలని కోరారు గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్ విజ్ఞత చేశారు.

## జగన్ కోటి సంతకాలు మాకు వద్దు టిడిపి కూటమి ప్రభుత్వ అభివృద్ధియే మాకు ముద్దు

శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య గడిచిన ఐదు సంవత్సరాలలో ఎప్పుడు కూడా ఎక్కడ కూడా ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్ ఎక్కడ కూడా ప్రజల మధ్యకు రాలేదు . అదేమన్నా అంటే పరదాల కట్టుకొని సచివాలయానికి పోవడమే తప్ప ప్రజల్లో ఏ రోజు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు అనేది చేపట్టలేదు 2024 ఎలక్షన్లో కూటమి ప్రభుత్వం అఖండ మెజార్టీతో 165 సీట్లు గెలుచుకొని ఈ 16 నెలల కాలంలో గౌరవనీయులు పూజ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలలో నాలుగు పథకాలు అమలు చేసి భావితరాల పౌరులకు విద్యార్థిని విద్యార్థులకు బ్రహ్మాండమైన భవిష్యత్తును కల్పిస్తూ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో చదువుకున్న డిగ్రీ విద్యార్థులకు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని ఆకాంక్షతో ఎంతో విదేశీ ఫ్యాక్టరీల పెట్టుబడులు పెట్టడం జరుగుతా ఉన్నది ప్రతి నెల ఎక్కడో ఒక దగ్గర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రతి గడప తొక్కి వాళ్ళ సమస్యలను తెలుసుకొని వెంటనే అక్కడ అధికారులతో చర్చించి పరిష్కారమైన మార్గంలో పోతుంటే ఐదు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రాన్ని నాశనం చేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ఈరోజు జగన్ అబద్ధపు కోటి సంతకాలన్న పేరుతో మళ్లీ ప్రజల్లో అబద్ధపు ప్రచారాలు చేస్తూ ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక పిచ్చి పట్టి తిరుగుతున్నారు. ప్రజలారా అభివృద్ధి పదంగా ప్రజలే లక్ష్యంగా రాష్ట్ర భవిష్యత్తుని ముందుకు తీసుకోనిపోవాలని ఉద్దేశంతో ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకి ఆస్వాదిద్దాం ఆశీర్వాదం ఇస్తాం.

# డ్రగ్స్ కేసు కొట్టేయండి



డ్రగ్స్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. డ్రగ్స్ కేసులో ఏ7 గా ఉన్న అమన్ ప్రీత్ సింగ్ కు అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠాలతో సంబంధాలున్నట్లు విచారణలో తేలడంతో ప్రస్తుతం అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలో తనకు డ్రగ్స్ పెడ్లర్స్ తో సంబంధం లేదని వాదిస్తూ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్ పై తదుపరి విచారణ ఈ నెల 9వ తేదీకి వాయిదా వేశారు. కాగా గత నెల 19న హైదరాబాద్ బంజారాహిల్స్ సమీపంలోని మాల్ వద్ద ఈగల్, మాసబ్ట్యాంక్ పోలీసులు మాదకద్రవ్యాలు రెయిడ్స్ నిర్వహించారు. ఈసందర్భంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న నితిన్ సింఘానియా, షర్నిక్ సంఘీలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 43.7 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల సెల్‌ఫోన్లలో దొరికిన సమాచారం ప్రకారం అమన్ ప్రీత్ సింగ్ నెలరోజుల వ్యవధిలో ఆరుసార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు నిర్ధారణకు వచ్చారు.

# బిగ్ షాకిచ్చిన శ్రద్ధాకపూర్..



గత కొద్దికాలంగా ఇండియన్ సినీ ఇండస్ట్రీలో పెళ్లిళ్ల హవా కనిపిస్తోంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా చాలామంది సెలబ్రిటీలు బ్యాచ్‌లర్ లైఫ్‌కు గుడ్‌బై చెబుతూ కొత్త జీవితాన్ని మొదలుపెడుతున్నారు. కెరీర్‌తో పాటు పర్సనల్ లైఫ్‌కూ సమాన ప్రాధాన్యం ఇస్తూ, తమ జీవిత భాగస్వామితో సెటిల్ అవ్వాలని భావిస్తున్నారు. కొందరు స్టార్ సెలబ్రిటీలు ముందుగానే తమ పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించి అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం రిలేషన్‌షిప్‌ను సీక్రెట్‌గా ఉంచి, పెళ్లి తర్వాతే విషయం బయటపెడుతున్నారు. ఇంకొందరు సెలబ్రిటీలు మాత్రం ప్రేమ, పెళ్లి విషయాల్లో పూర్తి క్లారిటీ ఇవ్వకుండా.. పార్ట్‌నర్‌తో కలిసి ఈవెంట్స్, ఫంక్షన్లకు హాజరవుతూ ఆసక్తిని పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అభిమానులు, నెటిజన్లు సోషల్ మీడియాలో అనేక రకాల ఊహాగానాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఇదే ట్రెండ్ బాలీవుడ్‌లోనూ కొనసాగుతోంది. తాజాగా, ఓ యంగ్ హీరోయిన్ పెళ్లి చేసుకుంటానని పెట్టిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ గత కొద్ది కాలంగా రచయిత రాహుల్ మోదీతో ప్రేమాయణం నడుపుతోంది. నిత్యం వీరిద్దరు పలు వెకేషన్స్‌కు, డిన్నర్‌కు వెళ్తూ వార్తల్లో నిలుస్తున్నారు. అయినప్పటికీ తమ రిలేషన్‌షిప్ గురించి మాత్రం అధికారికంగా స్పందించడం లేదు. ఎన్ని వార్తలు వచ్చినప్పటికీ సైలెంట్‌గా తమ పని తాము చేసుకుంటున్నారు. ఈక్రమంలోనే.. ఓ జ్యువెలరీ బ్రాండ్ ప్రమోషన్స్‌లో భాగంగా శ్రద్ధా పెళ్లిపై స్పందించింది. అందులో లవ్ బ్రేకప్ గురించి మాట్లాడింది. ఇక ఈ వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. దీంతో అది చూసిన ఓ నెటిజన్.. మీ పెళ్లి సంగతేంటి అని అడగ్గా.. దానికి శ్రద్ధా స్పందిస్తూ.. "నేను కూడా పెళ్లి చేసుకుంటాను" అని రిప్లై ఇవ్వడం గమనార్హం.

## పక్కనే ఉంటూ నన్ను ముంచేశాడు..

తెలుగు ప్రేక్షకులకు నటుడు మధునందన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎన్నో తెలుగు సినిమాల్లో హీరోలకు ఫ్రెండ్ క్యారెక్టర్‌లో చేసి తన నటన, కామెడీ టైమింగ్‌తో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్నాడు. పలు చిత్రాల్లో కీలక పాత్రలో కనిపించిన ఆయన పలు హిట్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఒకప్పుడు వరుస సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించాడు. ప్రస్తుతం పలు కారణాల వల్ల సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చాడు. దానికి కారణంగా ఓ వ్యక్తి వల్ల తాను చాలా మొత్తంలో డబ్బును కోల్పోయాడని తెలుస్తోంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మధునందన్ ఈ విషయంపై స్పందిస్తూ.. ఎమోషనల్ అయ్యాడు. ఎవరైనా సరే ఫ్రెండ్ అని నమ్మి నాలాగా మోసపోకండి. ఆ గుడ్డి నమ్మకమే మనల్ని దారుణంగా మోసపోయేలా చేస్తుంది. నేను కూడా అలానే నమ్మి మోసపోయాను. తిండి తిప్పలు మానేసి సినిమాలు చేసి లక్షల్లో డబ్బులు కూడబెట్టాను. ఈ సమయంలోనే.. నా ఫ్రెండ్ ఏదో హోటల్ బిజినెస్ పెడతానంటే నమ్మి దాదాపు రూ. 25 లక్షలు ఇచ్చాను. కానీ వాడు వేరే వాడికి ఇచ్చి బాగా లాస్ అవ్వడంతో నన్ను ముంచేశాడు. ఫ్రెండ్ అని నమ్మితే పక్కనే ఉంటూ మోసం చేశాడు. అతన్ని అడిగి కూడా ప్రయోజనం లేదని సైలెంట్‌గా ఉన్నాను. అప్పుడే నిర్ణయించుకున్నాను. ఇకనుంచి ఎవరినీ గుడ్డిగా నమ్మి ఏది ఇవ్వకూడదని.. ఈక్రమంలోనే నాకు సినిమా అవకాశాలు కూడా రాలేదు

# రిలీజ్ కంటే ముందే బ్రేకులు




నవీన్ పోలిశెట్టి హీరోగా వస్తున్న తాజా సినిమా అనగనగా ఒక రాజు. సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నవీన్ పోలిశెట్టి ప్రమోషన్స్ లో దూసుకు వెళ్తున్నాడు. ఈ మూవీలో నవీన్ పొలిశెట్టి ( ఔజీలవవని ఖనీశ్రీతిబష్ట్రవబిబిఎ) హీరోగా చేస్తుండగా మీనాక్షి చౌదరి హీరోయిన్ గా మెరువనున్నారు. ఈ సినిమాకు మారి దర్శకత్వం వహిస్తుండగా, సితార ఎంటర్ టైన్మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్ పై ఈ సినిమా వస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. అయితే ఈ సినిమా నుంచి తాజాగా కీలక అప్డేట్ వచ్చింది. ట్రైలర్ రిలీజ్ లాంచ్ ను వాయిదా వేసింది చిత్ర బృందం. జనవరి 7వ తేదీన సాయంత్రం ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేయాలని ముందుగా అనుకున్నారు. కానీ తాజాగా ఆ తేదీని మార్చుతూ అధికారిక ప్రకటన చేసింది చిత్ర బృందం. జనవరి 8వ తేదీన ఉదయం 10 గంటలకు శ్రీరాములు థియేటర్ లో ఈ మూవీ ట్రైలర్ లాంచ్ చేయబోతున్నట్లు అధికారిక ప్రకటన చేసింది.



# శివకార్తికేయన్‌కు ఊహించని అనుభవం

కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ తాజాగా ఓ ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తనపై జరుగుతున్న ట్రోలింగ్ ఈసారి వ్యక్తిగత హద్దులు దాటిందని చెబుతూ ఆయన ఎమోషనల్ అయ్యాడు. ముఖ్యంగా తన కుటుంబాన్ని వివాదాల్లోకి లాగుతూ ఇబ్బంది పెడుతున్నారని చెప్పడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. తన కెరీర్‌లో ఎన్నో రకాల సైబర్ ఎటాక్స్‌ను ఎదుర్కొన్నానని, అవి చాలా వరకు ప్లాన్డ్, పెయిడ్ దాడులేనని శివకార్తికేయన్ వెల్లడించాడు. అయితే ఈసారి మాత్రం పరిస్థితి భిన్నమని అన్నాడు. తనను విమర్శించడమే కాకుండా తన కుటుంబ సభ్యులను టార్గెట్ చేయడం తీవ్ర మనస్తాపాన్ని కలిగించిందని చెప్పాడు. ఈ ఘటన వల్ల ఇంట్లో అందరూ బాధపడ్డామని, ఆ క్షణాలు చాలా కఠినంగా గడిచాయని తెలిపారు. ఈ సమయంలో తన అమ్మ అడిగిన ప్రశ్నను గుర్తు చేసుకుంటూ ఆయన మరింత ఎమోషనల్ అయ్యాడు. "ఇలాంటి పరిస్థితుల్లో మనకు ఎవరున్నారు?" అని ఆమె అడిగిందని చెప్పాడు. అప్పుడు తాను తన అమ్మకు, తనను ప్రేమించే లక్షలాది మంది అభిమానులే తన బలం అని, ధైర్యంగా ఉండమని చెప్పానని పేర్కొన్నాడు. అయితే ఈ వివాదానికి కారణమైన అంశాన్ని మాత్రం ఆయన బయటపెట్టలేదు.

ఇదిలా ఉండగా, శివకార్తికేయన్ మాట్లాడుతున్న సమయంలో విజయ్ అభిమానులు 'తమిళగ వెట్రి కళగం' అంటూ నినాదాలు చేయడం గమనార్హం. 'పరాశక్తి', 'జననాయకన్' సినిమాలు ఒకే సమయంలో రాబోతున్న నేపథ్యంలో అభిమానుల మధ్య టెన్షన్ పెరిగిందని, అందుకే ఇలా జరిగిందని టాక్ నడుస్తోంది.

# ఫన్ యాక్షన్ ఎమోషన్

## అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి..



మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి 'మన శంకర వర ప్రసాద్ గారు'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇందులో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రతో నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తోంది. 'మన శంకర వర ప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. "ఇది మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ చేయడం ఒగ గౌరవంగా భావిస్తున్నాము. నాన్నగారి కోర్ జానర్ లో చేయడం, అనిల్ గారు ఆ జానర్ ని తీసుకోవడం సూపర్బ్. సాహు గారితో జర్నీ బ్యూటీఫుల్. ఇది చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ కాంబినేషన్ మళ్ళీ కంటిన్యూ కావాలని కోరుకుంటున్నాను. వెంకటేష్ గారు బిగ్ ఇంపాక్ట్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఆయన వచ్చిన తర్వాత ఫన్ మరింతగా రైజ్ అవుతుంది. చాలా ముఖ్యమైన పాత్ర. చాలా ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న రిచ్ క్యారెక్టర్. చిరంజీవి గారి క్యారెక్టర్ లో ఫన్ యాక్షన్ ఎమోషన్ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. వెంకటేష్ గారు చిరంజీవి గారి మధ్య చాలా అద్భుతమైన కామెడీ సీన్స్‌ఉంటాయి. ట్రైలర్ జస్ట్ సాంపిల్ మాత్రమే. ఈ సినిమా సంక్రాంతి విందు అనేది చిన్న మాట.. అద్భుతంగా ఉంటుంది" అన్నారు.

# 'నారి నారి నడుమ మురారి' నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్



చార్మింగ్ స్టార్ శర్వా నంద్, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి' జనవరి 14న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయు, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్ర బృందం మ్యూజికల్ ప్రమోషన్స్ ని ప్రారంభించింది. విశాల్ చంద్రశేఖర్ స్వరపరిచిన ఫస్ట్ సింగిల్ 'భల్లే భల్లే' సాంగ్‌ను విడుదల చేశారు. ఇది యంగ్ లవ్ లోని హ్యాపీనెస్ ని ప్రజెంట్ చేస్తోంది. హరిచరణ్ పాడిన, రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాట విన్న వెంటనే ఆకట్టుకుంటుంది. శర్వా, సాక్షి పాత్రల మధ్య ఉండే కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పాట ఒక విజువల్ ట్రీట్‌లా ఉంది. కేరళలోని పచ్చని ప్రకృతి సౌందర్యం నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాటలోని ఫ్రేమ్‌లు, జంట మధ్య వికసిస్తున్న ప్రేమ అద్భుతంగా చూపించాయి.

# తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుంది: మహేష్ కుమార్ గౌడ్

- తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని నెంబర్ వన్ రాష్ట్రంగా ముందుకు తీస్తుకుతున్న ముఖ్యమంత్రి
- రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో గ్రేటర్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, తవిడబోయిన గిరిబాబు ,ఉప్పల్ సర్కిల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సర్వి మురళి గౌడ్, ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తున్నాడని, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని, కార్యకర్తలతో నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ ని బలోపేతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షమ పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకుల పై ఉన్నదని, ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మే పరిస్థితులు తెలంగాణ రాష్ట్ర ప్రజలు లేరని, తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలుస్తుందని ఈ సందర్భంగా అన్నారు.

## కాశీం స్వామి ఉరుసు సందర్భంగా

# రాష్ట్ర స్థాయి రాతి దూలం పోటీలు

- మాజీ సర్పంచ్ బర్మా వీరభద్రప్ప.

**తుగ్గలి:** తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్ గ్రామంలో వెలసిన శ్రీ కాశీం స్వామి ఉరుసు సందర్భంగా జనవరి 25 ఆదివారం రోజున పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆశీస్సులతో రాష్ట్ర మరియు అంతరాష్ట్ర రాతిదూలం పోటీలను నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ బర్మా వీరభద్రప్ప తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాతి దూలం పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ మెంబర్ వెంకటపతి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి,పత్తికొండ ఎమ్మెల్యే పి.ఏ నరసింహ చౌదరిలు హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు.రాతిదూలం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి బర్మా వీరభద్రప్ప 50,000,రెండవ బహుమతి మేకల ఓబులప్ప 40 వేలు,మూడవ బహుమతి చిన్నగుంటి కాసింనాయుడు, లక్ష్మి కాంత్,రాజు,ఆర్ఎంపి కాసిం నాయుడు 30 వేలు,నాలుగో బహుమతి బర్మా కౌశిక్,ఎఫ్ఏ కావిన్ 20 వేలు, ఐదవ బహుమతి చిన్న సంజప్ప, గురురంగస్వామి 10 వేలు,ఆరవ బహుమతి పెద్ద తిమ్మప్ప శ్రీనివాసులు 5 వేలు అందజేయినట్లు ఆయన తెలియజేశారు.రాతిదూలం బండను దాత చిన్న తిమ్మప్ప గారి ఓబులేసు ఏర్పాటు చేయునట్లు ఆయన తెలియజేశారు.కావున కాశీం స్వామి ఉరుసు సందర్భంగా ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలను ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ బర్మా వీరభద్రప్ప తెలియజేశారు.

# క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి : అజారుద్దీన్

- రాజీవ్ గాంధీని దేశం ఎప్పటికీ మర్చిపోదు: మహేష్ కుమార్ గౌడ్
- క్రీడాకారులు దేశానికి వెన్నెముక: హనుమంతరావు
- రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్తుంది



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు తీస్తుకు ుందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.హైదరాబాద్ అంబర్ పేట లోని వాటర్ వర్క్ గ్రౌండ్స్ లో పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ అండర్ 19 లీగ్ టి 20 క్రికెట్ ఛాంపియన్షిప్ 2026 ప్రారంభోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ లు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడల పోటీలకు దేశవ్యాప్తంగా 11 జట్టులు పాల్గొన్నాయి. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి విద్య వైద్యంతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రతి ఏటా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పేరిట ఈ ఛాంపియన్షిప్ లింక్ పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషమని అన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చొరవతో దేశంలో టెక్నాలజీ విస్తరించిందని గుర్తు చేశారు.మైనార్టీ శాఖ మంత్రి అజరుద్దీన్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక క్రీడాకారులని క్రీడాకారులు ప్రతిభతో క్రీడల్లో రాణిస్తే రాష్ట్రానికి దేశానికి పేరు ప్రతిష్టలు వస్తాయని, క్రీడలను ఏకాగ్రతతో ఆడితే విజయం సాధ్యమవుతుందని, స్వార్థపూరిత రాజకీయాలు క్రీడల పట్ల చేయవద్దని, క్రీడాకారులను అందరం ప్రోత్సహించాలని, క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారని తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి కృషి అభినందనీయమని ఈ సందర్భంగా అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఎక్కడ చూసినా పిల్లలు మొబైల్ ఫోన్లకు, డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారని, ఆటల పట్ల ఆసక్తి ఉండేలా అవకాశాలు కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో యువత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. యువతను అన్ని రంగాల్లో చేస్తున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈనెల 10వ తారీఖున ఎల్బీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ కి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మైనార్టీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ ఫయీం ఖురేషి,అంబర్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ రోహిన్ రెడ్డి, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు మోతే రోహిత్, హైదరాబాద్ క్రికెట్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆది అవినాష్,జనరల్ సెక్రటరీ శంబుల శ్రీకాంత్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు జ్ఞానేశ్వర్ గౌడ్, పులి జగన్, నారాయణస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ యాదవ్,గరిగంటి రమేష్,తోలుపు నూరి కృష్ణ గౌడ్, రామ్మోహన్, లక్ష్మణ్, మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## పేద గిరిజనులకు అండగా

# ఆదివాసి గిరిజన సంఘం

- ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్



**చింతపల్లి/(అరకులోయ** చింతపల్లి మండలం ఆంధ్ర కాశ్మీర్ కి పేరు పొందిన తాజంగి పంచాయితీ, వంత మామిడి గ్రామంలో కృష్ణ మెటర్నిటీ నర్సింగ్ హోమ్ డాక్టర్, కమల తేజస్వి ప్రభంజనం వారి ఆర్థిక సహకారంతో, 60 దుప్పట్లు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రముఖ సంస్థలు సేవా సంఘాలు దుప్పట్లతోపాటు మెడకల్ క్యాంపులు కూడా నిర్వహించాలని ఆదివాసి గిరిజన సంఘం కోరుతుందని అన్నారు, ఆదివాసి గిరిజన సంఘం పోరాటలతో పాటు మెడికల్ క్యాంపులు కూడా సామాజిక దృపదంలో అన్నారు, గిరిజన చట్టాలు హక్కులు అమలు కోసం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, పాంగి, ధనుంజయ్ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి, సాగిన చిరంజీవి, స్థానిక గిరిజనులు బోనంగి రామన్న పడాల్, పిట్టల పోతురాజు, బోనంగి, తెల్లన పడాల్, తిమ్మడ అప్పలనాయుడు మరియు వంతమామిడి గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీలోజిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే లక్ష్యం

- గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్
- హామీల అమలులో సర్పంచ్ భాస్కర్ చొరవ అభినందనీయం
- నీలోజిపల్లి పలువురు గ్రామస్తులు





**బోయినిపల్లి ( ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు గ్రామాభివృద్ధి లక్ష్యంగా కంకణబద్ధులై శరవేగంగా కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తున్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా బుధవారం గ్రామంలోని అంతర్గత రహదారులకు అడ్డంగా, ప్రజలకు ఇబ్బందికరంగా మారిన అనవసర చెట్లు, చెట్ల కొమ్మలను తొలగించే పనులను పూర్తిచేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ,"రోజువారీగా ఎదురయ్యే చిన్న సమస్యలను సైతం వెంటనే గుర్తించి పరిష్కరిస్తున్న సర్పంచ్ చొరవ అభినందనీయం. చెట్ల కొమ్మల తొలగింపుతో రహదారులపై ప్రమాదాలు తగ్గుతాయి. గ్రామాభివృద్ధి పనులు ఇదే వేగంతో కొనసాగాలని కోరుకుంటున్నాం" అని హర్షం వ్యక్తం చేశారు.అదే సందర్భంగా సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ,"ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడమే మా లక్ష్యం. గ్రామంలో భద్రత, పరిశుభ్రత,మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే సమస్యలను తొలగిస్తూ, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపడతాం. గ్రామ ప్రజల సహకారంతో నీలోజిపల్లిని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు.(

# గండికోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దాం

- కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



జనవరి 11, 12, 13 తేదీల్లో వైభవంగా గండికోట ఉత్సవాల నిర్వహణ.బద్వేలు ఉదయం ప్రతినిధిరాయలసీమ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే గండికోట "గండికోట ఉత్సవాల" ను అత్యంత వైభవంగా నిర్వహించేలా ప్రత్యేక కార్య చరణ ప్రణాళికలు రూపొందించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గండికోట ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా అధికారులతో, ఈవెంట్ నిర్వహక ప్రతినిధులు, జిల్లా పర్యాటక శాఖ, ఏపిటిడిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గండికోట పర్యాటక ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టే అన్ని రకాల కార్యక్రమాలకు సంబంధించిన మ్యాపులను ఈవెంట్ మేనేజర్లు ప్రదర్శించగా.. జిల్లా కలెక్టర్ వాటిపై పలు సూచనలు, సలహాలను అందించారు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా.. రాయలసీమ వైభావాన్ని, గండికోట చారిత్రక ప్రాశస్త్యాన్ని వివరించే అన్ని రకాల కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

## చిత్తూరు ప్రభుత్వం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన

# చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని రకాల అభివృద్ధి చేసే అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించిన చిత్తూరు ఎంపీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఉన్నతాధికారులకు సూచించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్**



**చిత్తూరు** నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర విభాగాలు, వార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వార్డులలో వైద్య సేవలను పొందుతున్న రోగులను కూడా పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలు వాటి వివరాలను, ఓపిగ్గా ఆరాదీశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.

ఆధునిక యుగానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం అమలు పరిచే ఆధునిక వైద్యం పై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు , ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యాన్ని అందించాలని ఎంపీ తెలియజేశారు. అదే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని రకాల అభివృద్ధి చేసే అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.మరి ముఖ్యంగా సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించి, వాటి నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆశయాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్యాధికారులు రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల పై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులకు చిత్తూరు ఎంపీ సూచించారు.

## హైకోర్టు ఉత్తర్వుల మేరకు కమ్యూనిటీ డ్రై లెట్రిన్ కూల్చివేత



**తుగ్గలి:** తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామం నందు హైకోర్టు ఆదేశాల మేరకు బస్టాండ్ కు వెనుక వైపున వున్న కమ్యునిటీ డ్రై లెట్రిన్ అధికారులు కూల్చివేశారు.జొన్నగిరి గ్రామ నివాసి అయిన చెరువు రాజశేఖర్ తన ఇంటి ముందు కమ్యునిటీ డ్రై లెట్రిన్ వున్నందువలన చుట్టుపక్కల ఉన్న కుటుంబాలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని,చెడు వాసన వల్ల వ్యాధులు కూడా వస్తున్నాయని,ప్రజల ఆరోగ్యం దృష్ట్యా డ్రై లెట్రిన్ ను తొలగించాలని హైకోర్టు కేసు దాఖలు చేశారు. హైకోర్టు రెవెన్యూ మరియు పోలీసు అధికారుల సహకారంతో గ్రామ పంచాయతీ అధికారులు సదరు డ్రై లెట్రిన్ ను తొలగించాలని ఉత్తర్వులు ఇవ్వడంతో,కోర్టు ఆదేశాల మేరకు బుధవారం రోజున జొన్నగిరి గ్రామంలో రెవెన్యూ మరియు పోలీసు అధికారుల సహకారంతో డ్రై లెట్రిన్ ను అధికారులు తొలగించారు.ఈ కార్యక్రమంలో జొన్నగిరి యస్.ఐ మల్లికార్జున,ఆర్.ఐ వెంకట్రాముడు,పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ నారాయణ స్వామి,వీఆర్వో కాశీ రంగస్వామి,జొన్నగిరి పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ షెడ్ నిర్మాణం అనుమతులు ఎక్కడ.?

- వివరాలు అడిగిన తెలపని అధికారులు మత్లబ్ ఏమిటి.?
- నాలా కన్వర్షన్ చేయకుండానే వ్యవసాయ భూములలో భారీ షెడ్ నిర్మాణమా.?
- టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో జరుగుతుందని స్థానికుల ఆరోపణలు

**కీసర (ప్రశ్న న్యూస్)** అధికారుల, పాలకుల నిర్లక్ష్యం సమాజానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. అంకిరెడ్డిపల్లి మెయిన్ రోడ్డులో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కీసర సర్కిల్ఉ1 పరిధిలోని అంకిరెడ్డిపల్లి మెయిన్ రోడ్డులో ఉన్న సర్వే నెంబర్ 147, 148లలో భారీగా అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతుండటం స్థానికుల లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అవసరమైన అనుమతులు లేకుండా, సంబంధిత అధికారుల నుండి అనుమతులు తీసుకోకుండానే ఈ నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.వ్యవసాయ భూమి స్వరూపాన్ని మార్చుతూ రెవిన్యూలో కన్వర్షన్ చేయకుండానే పెద్ద ఎత్తున ఇనుప షెడ్లు నిర్మించడం వల్ల రహదారి భద్రతకు ముప్పు ఏర్పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అంకిరెడ్డిపల్లి మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ పెరుగుతున్న ఈ తరుణంలో అక్రమ షెడ్ వలన ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం






చేస్తున్నారు.నిర్మాణ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ జరుగుతున్న ఈ పనులపై మున్సిపల్ ఉన్నత అధికారులు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.ఈ అక్రమ షెడ్ నిర్మాణంపై తక్షణమే విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లను తొలగించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేదంటే ప్రజా ఉద్యమాలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించి, మున్సిపల్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నగర రోడ్లపై బైక్ రేసులు - నిద్రమత్తులో పోలీసులు

- ఫ్లై ఓవర్లపై బస్సులను అనుమతించవద్దు
- రోడ్లపై బైక్ రేసులపై చర్యలేవి.?
- యూ టర్న్‌ల వద్ద పోలీసులను మోహరించాలి
- క్షత్రస్థాయిలో అమలుకాని కమీషనర్ రోడ్డు భద్రత హెచ్చరికలు





**హైదరాబాదు (ప్రశ్న న్యూస్)** పబ్లిక్ రోడ్లపై బైక్ రేసింగ్ చేయడం చట్టవిరుద్ధమే కాక అత్యంత ప్రమాదకరం. ఇది ప్రాణాలకు ప్రమాదం కలిగించడమే కాకుండా, ఇతరుల భద్రతకు కూడా హాని చేస్తుంది. అయితే యస్.ఆర్ నగర్ ప్రధాన రహదారిపై ప్రతి రోజూ ఉదయం నుండి రాత్రి వరకు బైక్ రేసింగులు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. యస్.ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు నుండే భయంకరమై శబ్దంతో అత్యంత ప్రమాదకరంగా బైక్ పై విన్యాసాలు చేస్తున్నను ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సోయి లేదు. ప్రతిరోజు రోడ్డుపై బైక్ రేసులతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నరు. నగర్ పోలీస్ కమీషనర్ సజ్జనార్ దృష్టి సారించి రోడ్లపై జరుగుతున్న బైక్ రేసింగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

### ఫ్లై ఓవర్ లపై బస్సు లను నియంత్రించాలి

ట్రాఫిక్ సమస్యక మారు పేరు హైదరాబాద్ మహానగరం. ట్రాఫిక్ సమస్య పరిష్కారించడంలో ఒక మెట్టు పైక్కితే పది మెట్లు కిందకు దిగి పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ముఖ్యంగా అర్.టీ.సి (సిటీ) బస్సు డ్రైవర్లు తమ వాహనాలను ఇష్టానుసారంగా నడుపుతూ ట్రాఫిక్ జామ్ కు కారణమవుచున్నారు. ముఖ్యంగా సంతోష్ నగర్ నుండి కోఠి వెళ్ళాల్సిన బస్సులు ఫ్లై ఓవర్ కింద నుండి వెళ్ళాల్సి ఉండగా ఫ్లై ఓవర్ పై నుండి వెళ్ళి యూ టర్న్ తీసుకుంటుడడంతో విజయవాడ వైపు వెళ్లే రోడ్డు పై ట్రాఫిక్ సమస్య మరింత జటిలం గా మారింది. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఆర్.టీ.సి బస్సు లను ఫ్లై ఓవర్ లపైకి అనుమతించ వద్దని ప్రజలు కోరుతున్నారు.

### సెల్ ఫోన్ డ్రైవింగ్ పై చర్యలేవి

ఇటీవల నగర్ పోలీస్ కమీషనర్ సజ్జనార్ రోడ్డు నిబంధనలపై స్పందిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో నగర్ ప్రజలు కమీషనర్ హెచ్చరికను స్వాగతించారు. దీంతో ట్రాఫిక్ సమస్య కొంతవరకైనా తగ్గు ముఖం పడుతుందని ఆశించారు. కానీ క్షత్రస్థాయిలో కమీషనర్ హెచ్చరికలు అమలు కాకపోవడం అటుంచి ట్రాఫిక్ సమస్య మరింత జటిలంగా మారింది. ముఖ్యంగా ప్రధాన రహదారులపై ఉన్న యూ టర్నుల వద్ద పోలీసులను మోహరించి ట్రాఫిక్ జామ్ లు కాకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పోలవరం పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష

- నిర్వాసితులపై పూర్తి ఫోకస్ పెట్టాలని ఆదేశం



అమరావతి (ప్రశ్న న్యూస్) సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై దృష్టి సారించారు. బుధవారం ఆయన ప్రాజెక్టు సైట్ వద్ద జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులో మిగిలిన పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులో ఇప్పటికే 87 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పనులపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ఆదేశించారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా పోలవరం ఎడమ కాలువ పనులను వేగవంతం చేయాలని సీఎం తెలిపారు. కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతానికి కూడా నీరందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కీలక సూచన చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారధి, నాదెండ్ల మనోహర్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వచ్చే మే నెల మొదటి వారంలో తాను మళ్లీ పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని స్వయంగా తనిఖీ చేస్తానని చంద్రబాబు వెల్లడించారు.

## హైదరాబాద్ మౌలానా ఉర్దూ యూనివర్శిటీ భూముల స్వాధీనానికి జిల్లా కలెక్టర్ నోటీసులు

- మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మౌలానా ఉర్దూ యూనివర్శిటీ లోని 50 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని నోటీసుల్లో కలెక్టర్ పేర్కొనడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. వేల కోట్ల రూపాయల విలువైన వర్శిటీ భూములను అమ్మి దోచుకోవాలనుకుంటున్నారా? కనీస సౌకర్యాలు కల్పించడం చేతగాని ప్రభుత్వం విద్యా సంస్థల భూములను అమ్ముకోవాలనుకుంటోందని ఆరోపించారు. విద్యా సంస్థల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ సర్కార్ కు అల్టిమేటం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతమైన అనేక ప్రభుత్వ భూములున్నాయి. పాతబస్తీలో సల్కం చెరువును కబ్జా చేసి విద్యా వ్యాపారం చేస్తున్న ఒవైసీపై చర్యలేవి? వాటిని స్వాధీనం చేసుకుని ప్రజోపయోగ అవసరాలకు ఎందుకు ఉపయోగించడం లేదు. విద్యార్థుల భవిష్యత్త్ అవసరాలకు ఉపయోగపడే వర్శిటీల, విద్యా సంస్థల భూములపై కన్నేయడం సిగ్గు చేటని అన్నారు. తక్షణమే సర్కార్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

# లంచాలు తిన్నారా.? అక్రమ షెడ్‌పై చర్యలు మరిచారు

- జోనల్ సిపి కృష్ణమోహన్ కనుసైగల్లో అక్రమ షెడ్ నిర్మాణం
- అక్రమ నిర్మాణాలను కాపాడుతున్న సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్ లు
- కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో అడ్డగోలుగా అవినీతి తందా.?
- న్యాక్ ఇంజనీర్ల కనుసైగల్లో సెటిల్మెంట్ల వ్యవహారం అంటూ స్థానికుల ఆరోపణలు







**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో రాధిక థియేటర్ రహదారిపై ఇటీవల పెద్ద ఎత్తున ఎలాంటి అనుమతులు లేకుండా భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతుందని స్థానికుల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రస్తుత జోనల్ సిపి కృష్ణమోహన్ కనుసైగల్లో జరుగుతోందని దీనిపై స్థానికులు ఎన్ని ఫిర్యాదు చేసిన కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక భారీగా లంచాలు చేతులు మారినట్లు స్థానికులు విమర్శిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా కమ్మర్షియల్ నిర్మాణాలు విస్తృతంగా జరుగుతున్నాయని, స్థానికులు తాము ఫిర్యాదు చేస్తున్న అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదంటూ మండిపడుతున్నారు. రహదారిపై అధికారులు లంచాలు తీసుకొని భారీ అక్రమ షెడ్ నిర్మాణం చేయిస్తున్నారని రెండు నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేయకుండా ఏసీపీ కృష్ణ మోహన్ అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలో ప్రముఖ రహదారులపై అనుమతి లేకుండా షెడ్లు, కమర్షియల్ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్న చైన్ మెన్ లు సెక్షన్ ఆఫీసర్ ఏసీపి డ్యూటీ చేయడం లేదా లేక లంచాలు తీసుకొని మౌనంగా ఉన్నారా.? అంటూ ఫిర్యాదుదారులు మండిపడుతున్నారు.

### బాధ్యత రహిత్యంగా కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు పై నిర్లక్ష్యం ఆరోపణలు చాలా ఉన్నాయి. దానికి తోడు న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్ లు అందిన కాడికి దండుకొని అక్రమ నిర్మాణాల దారులకు పూర్తిగా సహకరిస్తున్నారని ఉన్నత అధికారులకు సైతం లంచాలలో వాటా ఇవ్వడం వల్ల అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### డిప్యూటీ కమిషనర్ స్పందించేనా.?

కాప్రా సర్కిల్ పరిధిలో గతంలో డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహించిన జగన్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆయన పై అనేక ఫిర్యాదులు వచ్చిన ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పత్రికా విలేకరులు, ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ నాయకుల తొత్తుగా డిప్యూటీ కమిషనర్ జగన్ వ్యవహరించారని ఆరోపణలు ఉన్నాయి. ఆయన ట్రాన్స్ఫర్ తో స్థానికులలో పండగ వాతావరణం నెలకొన్నది. అయితే ప్రస్తుతం వచ్చిన డిప్యూటీ కమిషనర్ జగన్ ప్రోత్సహించిన అవినీతి అక్రమాలను కట్టడి చేసి అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తారో లేక నాకు కూడా గత డిప్యూటీ కమిషనర్ వలే లంచాలలో వాటాలు కావాలని అక్రమాలను ప్రోత్సహిస్తారో వేచి చూడాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588